జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523


సంపుటి 15 సంచిక 208 విశాఖపట్నం గురువారం 14 ఏప్రిల్ 2022 8 పేజీలు వెల : 5.00

# మార్పు కనబడాలి.. సీఎం జగన్

అమరావతి: విద్యాశాఖపై తాడేపల్లి లోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. నాడు–నేడు రెండో దశ వేగం పెరగాలని, శరవేగంగా పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. రెండో దశ కింద దాదాపు 25 వేల స్కూళ్లలో పనులు చేపడుతున్నామని.. రెండో దశ నాడు–నేడు పనుల ద్వారా స్కూళ్లలో గణనీయంగా మార్పులు ఈ ఏడాది కనిపించాలని సీఎం అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో కూడా నాడు–నేడు కింద పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నాడు–నేడు ద్వారా చరిత్రలో ఈ ప్రభుత్వం పేరు, భాగస్వాములైన అధికారుల పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయని సీఎం వైఎస్ జగన్ అన్నారు.



సీఎం జగన్ ఏమన్నారంటే...:
నాడు–నేడు రెండోదశ ఖర్చు అంచనా రూ. 11,267 కోట్లు,ఈ విద్యాసంవత్సరంలో 8వ తరగతి ఇంగ్లిషు మాధ్యమంలోకి,నాడు–నేడు కింద 468 జూనియర్ కళాశాలల్లో పనులు,దీంతోపాటు ప్రతి మండలానికీ 2 జూనియర్ కళాశాలలు ఉండేలా చర్యలు తీసుకోండి, వీటిలో అమ్మాయిలకోసం ప్రత్యేకించి ఒక కాలేజీ ఏర్పాటు కావాలి
దీనిపై కార్యాచరణ తయారుచేయాలి: అధికారులకు, సీఎం ఆదేశం
జగనన్న విద్యాకానుకకు సర్వం సిద్ధం అయ్యామని తెలిపిన అధికారులు,స్కూళ్లు తెరిచే నాటికి వారికి విద్యాకానుక అందించేలా చర్యలు,విద్యాకానుకకు దాదాపుగా రూ.960 కోట్లు ఖర్చు,గతేడాదితో పోలిస్తే మరో రూ.200కోట్లకుపైగా అదనపు ఖర్చు,విద్యాకానుక కోసం ఖర్చు అయినా పర్వాలేదు: సీఎం,పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరూ మన పిల్లలే,వారిని బాగా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.నూతన విద్యా విధానానికి అనుగుణంగా స్కూళ్ల మ్యాపింగ్ పూర్తిచేశామన్న అధికారులు,విడతల వారీగా ఆరు కేటగిరీల స్కూళ్లను ప్రారంభిస్తామని తెలిపిన అధికారులు,ఈ జులై నుంచి మొదటి విడతలో మ్యాపింగ్ చేసిన స్కూళ్లు ప్రారంభం,తగినన్ని తరగతి గదులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించిన సీఎం
,కావాల్సిన తరగతి గదులను శరవేగంగా పూర్తిచేయాలని సిఎం అన్నారు.



## 'బాదుడే బాదుడు' చర్యలతో ప్రజలు విలవిల్లాడుతున్నారు: చంద్రబాబు

అమరావతి: 'బాదుడే బాదుడు' చర్యలతో ప్రజలు విలవిల్లాడుతున్నారని చంద్రబాబు అన్నారు. ఆర్టీసీ ఛార్జీల పెంపుతో ప్రజలపై తీవ్ర భారం పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. డీజిల్ సెస్ పేరుతో ఛార్జీల పెంపును వెనక్కి తీసుకోవాలన్నారు. వైసీపీ పాలనలో రెండోసారి ఆర్టీసీ ఛార్జీలు పెంచారని చంద్రబాబు గుర్తు చేశారు. విలీనం అయ్యాక ఆర్టీసీకి అండగా నిలవాల్సింది ప్రభుత్వమేనన్నారు. ప్రతివారం ఛార్జీలు, పన్నులు పెంచడం అలవాడుగా మారిందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే విద్యుత్, చెత్త, ప్రాపర్టీపై పన్నుల భారం వేశారని, పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజలు అల్లాడుతున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు



అమరావతి: ఏపీలో ఆర్టీసీ బస్సు ఛార్జీలను పెంచారు. డీజిల్ ధరల పెరుగుదలతో ఆర్టీసీ ఛార్జీలు పెంచినట్లు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఇక నుంచి పల్లెవెలుగు బస్సు కనీస ఛార్జీ రూ. 10 ఉంటుందని తెలిపారు. ఆర్టీసీ చార్జీలపై డీజిల్ సెస్ విధించారు. పల్లెవెలుగు బస్సుల్లో రూ. 2, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ. 5 పెంచినట్లు ఆర్టీసీ ఎండీ చెప్పారు. డీజిల్ బల్క్ రేటు విపరీతంగా పెరిగిందని ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. రేపట్నుంచి పల్లె వెలుగు బస్సులో కనీస చార్జి రూ.10 ఉంటుందని ఆయన వెల్లడించారు. సెస్ పెంపు వల్ల ఆర్టీసీకి రూ.720 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని ఆర్టీసీ ఎండీ వెల్లడించారు.ప్రస్తుతం ఆర్టీసీలో భారం భరించలేని పరిస్థితి ఉందని ద్వారకా తిరుమలరావు అన్నారు. ఉపయోగంలో లేని ఆర్టీసీ ఖాళీ స్థలాలను లీజుకు ఇస్తామని ఆర్టీసీ ఎండీ చెప్పారు. కార్గో సేవల ద్వారా కూడా ఆర్టీసీ ఆదాయం పెంచుకుంటామని ద్వారకా తిరుమలరావు స్పష్టం చేశారు.

## సైన్యంపై ఖర్చు భారంగా చూడొద్దు: ఆర్మీ చీఫ్



ఢిల్లీ : దేశ సైన్యంపై పెట్టే ఖర్చును ఆర్థికంగా భారంగా భావించకూడదు అని అభిప్రాయపడ్డారు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఎమ్.ఎమ్.నరవాణే. గాంధీనగర్‌లోని రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో నరవాణే పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యం గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "సరిహద్దుల్లో సైన్యం బలంగా ఉన్నప్పుడే ఒక దేశం సురక్షితంగా, ప్రశాంతంగా ఉంటుంది. అప్పుడే అభివృద్ధి చెందుతుంది. కాబట్టి, మన దేశం.. సైన్యంపై పెట్టే ఖర్చును ఆర్థికంగా భారంగా భావించకూడదు. ఒక పెట్టుబడిలా చూడాలి" అని నరవాణే అన్నారు. "దేశ భద్రత ప్రతి పౌరుడి మీద ఆధారపడి ఉంటుంది. అందరూ బాధ్యతగా ఉండాలి. వాట్సాప్‌లో వచ్చే తప్పుడు వార్తల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అలాంటివాటిని ప్రచారం చేయకూడదు. కొన్నిసార్లు చిన్న వార్తలే పెద్ద గొడవలకు దారితీస్తాయి. దీనివల్ల అంతిమంగా దేశమే నష్టపోతుంది" అని నరవాణే వ్యాఖ్యానించారు. ప్రస్తుతం దేశ సైన్యంలో మహిళల సంఖ్య పెరుగుతోందన్నారు.

# వినూత్న బహుజన కార్యక్రమం
# "మీలో ఎవరు లెజెండ్ బహుజన్"
## ప్రశ్న మాది లక్ష మీది పై ప్రశంసల వెల్లువ....



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) :పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ(అంబేద్కర్ టివి) ఛానల్ లో ప్రారంభమైన వినూత్న బహుజన కార్యక్రమం "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది" పై ప్రశంసల జల్లు కురుస్తూనే ఉంది.మూడవ రోజు ఈ ప్రోగ్రాం చైర్మన్ ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నేరేళ్ల కోటేశ్వరరావు, డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు,ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ వ్యాఖ్యాతలుగా పాల్గొనగా స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS VRS తో సహా పలువురు బహుజన నాయకులు అతిధులుగా పాల్గొని ఆటలో భాగమవుతూనే బహుజన ఉద్యమంలో తమ భాగస్వామ్యాన్ని తెలియజేశారు. మూడవ రోజు విశేషాలు....

**ప్రముఖ జర్నలిస్ట్ వల్లె రవి కుమార్ మాట్లాడుతూ...**
బహుజనుల చరిత్రలు తెలియజేసి సమాజాన్ని చైతన్యం చేసే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు మాస్టర్ కీ (అంబేద్కర్ టివి) ఛానల్ వారిని అభినందించారు. తాను నల్లగొండ జిల్లా చండూరు మండలం బోడంపర్తి గ్రామంలో కల్లుగీత కార్మికుల కుటుంబం లో జన్మించానని ,తన తండ్రి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారన్నారు.తాను చిన్నతనం లోనే వివక్షకు గురయ్యానని తమ కుటుంబాన్ని మొత్తం గ్రామ బహిష్కరణ గురి చేసారని,తన తండ్రి ధైర్యంగా ఆనాటి పరిస్థితులను ఎదుర్కొన్నారన్నారు. బ్రతకడం కోసం కులవృత్తి ని ,సామాజిక చైతన్యం కోసం ఎర్రజెండా ను తన తండ్రి చేతపట్టారన్నారు.తాను మొదట పీపుల్స్ వార్ ఉద్యమానికి ఆకర్షితుడినైనా చదువుపై మక్కువతో జర్నలిజం లోకి వచ్చానని,వ్యక్తిగతంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన వృత్తి పరంగా పలువురికి సహాయకారిగా ఉండడం ఆనందంగా ఉందని అన్నారు. అంబేద్కర్ లాంటి మహనీయుల త్యాగాల స్ఫూర్తితో మరింత కష్టపడి పనిచేయాలని పిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ను సాధించడం తనకు సంతోష కరమైన సంఘటన అని, బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా తన పోరాటం కొనసాగిస్తూనే ఉంటానని తెలిపారు.

**ఓఎన్ జిసి లో ఇంజనీర్ గా పనిచేసిన గంగయ్య మాట్లాడుతూ**
తాను నల్లగొండ జిల్లా చందుపట్ల గ్రామానికి చెందిన వాడినని, వేములపల్లి లో తన విద్యాభ్యాసం మొదలైందని చదువంటే ఇష్టంతో కష్టపడి పనిచేసే వాడినని

**(మిగతా 2లో..)**






# వినూత్న బహుజన కార్యక్రమం
# “మీలో ఎవరు లెజెండ్ బహుజన్”
## ప్రశ్న మాది లక్ష మీది పై ప్రశంసల వెల్లువ....

(మొదటి పేజీ తరువాయి)



యాదవ కుటుంబానికి చెందిన తనకు చిన్నతనం లో చదువుకోవడానికి కుటుంబం లో ఎవ్వరి సహకారం దొరకలేదని ఐనా ఉదయం పనిచేసి మధ్యాహ్నం చదువుకుని తిరిగి సాయంకాలం పనికి వెళ్ళేవాడినన్నారు.

**ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ మాట్లాడుతూ....**

తన స్వగ్రామం ధారూర్ అని చిన్నతనంలో తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాల లోనే విద్యను అభ్యసించానని,తన తండ్రి తాళం చెవి తయారు చేసే వారని, వారాంతపు మార్కెట్ లో పనిచేసే వారన్నారు. ఉదయం, సాయంత్రం కష్టపడి పనిచేస్తూనే తాను చదువుకున్నానని,తన చిన్ననాటినుండే సామాజిక పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలు అబ్బాయని, ఎన్ సి సి లో సి సర్టిఫికెట్ పొందానని, ప్యారాచ్యుటర్ గా పనిచేసానన్నారు.

**దళిత స్త్రీ శక్తి నేషనల్ కన్వీనర్ గడ్డం ఝాన్సీ మాట్లాడుతూ....**

తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది కి చెందిన తాను ఎమ్ ఏ ఎల్ ఎల్ ఎం పూర్తి చేసి గుంటూరు బార్ అసోసియేషన్ లో పనిచేశానన్నారు.తన తండ్రి ఉపాధ్యాయుడని, ఆయన అప్పట్లో నక్సల్బరీ ఉద్యమం తో కలిసి పనిచేశారన్నారు. తనకు తన తండ్రి స్ఫూర్తి అని తరువాత తన భర్త అండగా నిలిచారన్నారు. దళిత స్త్రీ శక్తి ఫౌండేషన్ స్థాపించి దళిత, ఆదివాసీ స్త్రీలకు తగిన ప్రాముఖ్యత లభించాలన్న సంకల్పంతో ఈ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. దళిత మహిళ గా ఉద్యమాలు చేయడం కష్టమైనా దృఢ సంకల్పంతో అన్నింటినీ అధిగమించానన్నారు.స్త్రీ గొప్పదనాన్ని చాటడం ఇష్టమని,అందులో దళిత స్త్రీలకు తోడ్పాటునందివ్వడం దళిత స్త్రీ శక్తి ఫౌండేషన్ లక్ష్యమన్నారు.

**ఎం వి ఫౌండేషన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...**

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి వాసినైన తాను చిన్ననాటి నుండి కమ్యూనిస్టు ప్రాబల్యం ఉన్న ఊరు కావడంతో బాల కార్మిక వ్యవస్థ కు వ్యతిరేకంగా 30 సంవత్సరాల క్రితం నుండి పోరాటం చేస్తున్నామని,నేడు ఎం వి ఫౌండేషన్ సేవలు రాష్ట్రం దాటి దేశపరిధిలో కొన్ని లక్షల మంది బాల కార్మికులను చదువుకునేలా చేశామన్నారు. బాల్య వివాహాలపై కూడా పోరాటం సాగిస్తున్నామన్నారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ,మాజీ ఎం ఎల్ ఏ ఆర్ కృష్ణయ్య, డాక్టర్ టివి ఆర్ రామనర్సయ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేరేళ్ల కోటేశ్వరరావు, ప్రొఫెసర్ శ్యామ్ సుందర్, ఇనుగాల భీం రావు, డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు,కోలా జనార్దన్, ప్రొఫెసర్ డిఎం రవిప్రసాద్, నేరేళ్ల సత్యనారాయణ, పల్లె రవి,కుసుమ భోగరాజు, డాక్టర్ ఎం ఏ షోయబ్,గడ్డం ఝాన్సీ, డాక్టర్ టివి ఆర్ రామనర్సయ్య,వసుల రామ్మూర్తి, ప్రొఫెసర్ వెంకట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైన్సు పట్ల ఆసక్తి పెంచేందుకు స్పెల్ బీ పోటీలు



చీరాల, ఏప్రియల్ 13, ప్రజాపాలన : సైన్సు సబ్జెక్ట్ పట్ల ఆసక్తి పెంచేందుకు, సైన్సు స్పెల్ బీ పోటీలు నిర్వహిస్తున్నట్లు, సైన్సు ఉపాధ్యాయు లు వంకా ప్రభాకరరావు అన్నారు. చీరాల కెజియం గరల్స్ హైస్కూల్,లో బుధవారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు సైన్స్ స్పెల్ బీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించండి: ఎమ్మెల్యే కరణం బలరాం



చీరాల, ఏప్రియల్ 13, ప్రజాపాలన : రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అధికారులకు చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి ఆదేశాలు జారీ చేశారు.చీరాల - ఒంగోలు ఆర్ అండ్ బి రోడ్డు లో, ప్రసాద్ నగర్ నుండి, వేటపాలెం వరకు, రూ.2 కోట్ల 60 లక్షలనిధులను,మంజూరు చేయించి, నిర్మాణం జరుగుతున్న రోడ్డును, శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేబలరాం మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణపనులను త్వరితగతిన పూర్తిచేసి, ప్రజల వాహనాలరాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. పలు చోట్ల చిన్న చిన్న మార్పులకు సంబంధించి, అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఆర్ అండ్ బీ. డి.ఇ. నరసింహులు,ఏ ఇ,తదితర అధికారులు, సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఆదర్శనీయమైన విద్యార్థులనిపించుకోవాలి : ఎమ్మెల్యే కరణం బలరామ్



చీరాల, ఏప్రిల్ 13, ప్రజాపాలన : క్రమశిక్షణ, పట్టుదలతో విద్యనభ్యసించి, చీరాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు, అందరికీ ఆదర్శనీయవంత మైన విద్యార్థులని, నిరూపించుకోవాలని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. చీరాల ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల (ఏపీ మోడల్ స్కూల్ ) ఈపూరుపాలెంలో వాటర్ ప్లాంట్ ,కంప్యూటర్ గదులను ప్రారంభం చేశారు.అనంతరం జరిగిన 4వ వార్షికోత్సవ వేడుకల్లో, శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు,చీరాల ఎంపీడీఓ సాంబశివరావు,ఎ పి యూ ఎఫ్ ఐ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు,ప్రిన్సిపల్ మామిళ్ళపల్లి మంజుల ,స్కూల్ కమిటీ ఛైర్మన్ దుడ్డు మధుబాబు,పి ఎ సిఎస్.ఛైర్మన్ బోయిన కేశవులు,కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు,మాజీ సర్పంచ్ నారాయణ,సాంబశివరావు, నాయకులు, కార్యకర్తలు, స్కూల్ విద్యా కమిటీ సభ్యులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్అధ్యాపకురాలు డి.వి.యన్ సుకన్యకి డాక్టరేట్



చీరాల, ఏప్రియల్ 13, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, అధ్యాపకురాలు డి.వి.యన్ సుకన్య, పి . హెచ్ . డి డిగ్రిపొందినట్లు,కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు మరియు కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావు లు తెలియ జేశారు.సయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డి.వి.యన్ సుకన్య కి, జె.యన్.యన్.టి.యు కె, కాకినాడ వారు, పి.హెచ్.డి డిగ్రిని ప్రధానము చేసినట్లు కళాశాల ప్రధానోధ్యాపకులు డా.మొయిద వేణుగోపాలరావు తెలిపారు. డి.వి.యన్ సుకన్య “ఫాక్ట్ అడెప్టివ్ డిటెక్షన్ ఆఫ్ పల్మనరి నోడ్యుల్స్ ప్రమ్ సి.టిస్కాన్ ఇమేజెస్ “ అనే అంశం పరిశోధన గావించి, పి.హెచ్.డి డిగ్రీ ని సాధించినట్లు తెలిపారు. నంబూరు,వి.వి.ఐ.టి,డీన్ ఆఫ్ ఎకడమిక్స్, డా.కె. గిరిబాబు, మరియు కాకినాడ జె.యన్.టి.యు కె, ఇన్చార్చ్ వైస్ చాన్సలర్ డా.బి.ప్రభాకరరావు ల ఆధ్వర్యములో,ఈ పరిశోధన గావించినట్లు తెలిపారు. ఈ పరిశోధనలో లంగ్ కాన్సర్ కు కారణమైన పల్మనరి మాడ్యూలాను, ముందే కనుగొన వచ్చునని తద్వారా, మనుషుల జీవన ప్రమాణం 50శాతం మెరుగు పరచవచ్చునని తెలియజేశారు. డి.వి.యన్ సుకన్య, పి.హెచ్.డి డిగ్రీ పొందిన సందర్భముగా జరిగిన అభినందన సభలో, ఇ.సి.ఇ విభాగాధిపతి డా. కె. జగదీశ్ బాబు మరియు కళాశాల అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు

## పశువుల సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి - ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఏప్రియల్ 13, ప్రజాపాలన : రైతు సంక్షేమవే లక్ష్యంగా, పశు పోషకుల శ్రేయస్సేయే ధ్యేయంగా, ఎమ్మెల్యే కరణం బలరాం ఆయన తనయుడు వైసీపీ యువనేత కరణం వెంకటేష్‌బాబు కృషి చేస్తున్నారని,ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సహకా రంతో, చీరాలమండలం కావూరివారిపాలెం పంచాయతీలో, తిరుమలతిరుపతి దేవస్థానంవారు, గతంలో ఉచితంగా అందజేసిన గోవులు,ఎద్దు లను, లబ్ధిదారులు ఏవిధంగా సంరక్షిస్తున్నారో, ఆర్ ఆర్ బి కే చైర్మన్ కావూరి రమణారెడ్డి పరిశీలించారు. ఏవిధంగా పశువులను సంరక్షి స్తున్నారో, ఏ విధమైన గ్రాసం అందిస్తున్నారో, తదితర అంశాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. పశువుల సంరక్షణ పట్ల, ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆవు మూత్రం, ఆవుపేడ ఏవిధంగా ఎరువుగా వాడవచ్చో, రైతులకు వివరించారు. ఆర్ బి కె చైర్మన్ వెంట, ప్రకృతి వ్యవసాయ మండల అధికారిణి భారతి,సాల్మన్ రాజు, ఆర్ బి కే అధికారులు, రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

### మాస్టర్ కీ(అంబేద్కర్ టీవీ) ఛానల్ శాటిలైట్ ఛానల్ గా మార్చటానికి ..
# బహుజనులందరు భాగస్వాములవ్వండి
### స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు పిలుపు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :బహుజనులకు రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో పలు వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS VRS మాస్టర్ కీ(అంబేద్కర్ టీవి) ఛానల్ శాటిలైట్ ఛానల్ గా మార్చటానికి బహుజనులందరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఆయన పిలుపునందుకుని బహుజనులు పెద్ద ఎత్తున మాస్టర్ కీ (అంబేద్కర్ టీవి) ఛానల్ లో షేర్లు కొంటుండగా,రెండు తెలుగు రాష్ట్రాల బహుజనులందరూ మాస్టర్ కీ ఛానల్ లో భాగస్వాములు కావాలని, ఇది బహుజనుల ఛానల్ అని,ఏ మీడియా కూడా చూపించని బహుజనుల సమస్యలను చూపిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని, బహుజన మహనీయుల చరిత్రలు ఏ మీడియాలో కూడా చూపించట్లేదని మాస్టర్ కీ(అంబేద్కర్ టీవి) ఛానల్ లో “మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది”అన్న కార్యక్రమం ద్వారా బహుజన మహనీయుల చరిత్రలు,బహుజన నాయకుల పోరాటాలను బహుజనుల ముందుంచడానికి వినూత్న కార్యక్రమం తో ముందుకు వస్తున్నామన్నారు.బహుజనులందరూ 10000 రూపాయల విలువైన షేర్లు కొని మాస్టర్ కీ(అంబేద్కర్ టీవి) ఛానల్ లో భాగస్వాములు కావాలని,ఛానల్ శాటిలైట్ ఛానల్ గా మార్చటానికి బహుజనులందరు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.

### డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో...
# మాస్టర్ కీ ( అంబేద్కర్ టీవీ) టీవీ ఛానల్ ను శాటిలైట్ ఛానల్ గా మార్చటానికి మద్దతు తెలిపిన గురజాల వెంకటశివభాగ్యరాజ్



బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 131వ జయంతిని పురస్కరించుకొని “పక్షికి రెక్కలు లేకుంటే ఎగర లేదు . బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు “ అని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారు చెప్పిన విషయాన్ని గుర్తు పెట్టుకొని , దేశంలో అనేక మాధ్యమాలు ఉన్నా దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయులు మార్గదర్శకులు పూలే, అంబేద్కర్, గౌతమ బుద్ధుడిని ఏ ఒక్క మాధ్యమం లో ప్రదర్శించడం లేదని , బహుజన రాజ్యాధికారం కొరకు నిరంతరం శ్రమించిన బహుజన ఆరాధ్యులు పూలే, అంబేద్కర్, గౌతమ బుద్ధుడు ని తమ చానల్ లో “లోగో” గా చేసుకొని 24 / 7గంటల పాటు ప్రదర్శిస్తూ బహుజనులను ఏకతాటిపైకి తెచ్చి బహుజన అభివృద్ధికి కృషి చేస్తూ, తద్వారా బహుజన రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో ప్రారంభమైన మాస్టర్ కీ టీవీ( అంబేద్కర్ టీవీ) ఛానల్ అందరూ కనీసం పదివేల రూపాయలతో విలువ భాగస్వాములు కావాలన్న స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యరావు పిలుపు ను అనుసరించి , బాపట్ల నుండి గురజాల వెంకట శివ భాగ్యరాజ్ ఐదు లక్షల రూపాయల విలువైన మాస్టర్ కి టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో షేర్లు కొనుగోలు చేయటానికి ముందుకు రావడం జరిగింది . “మన సంస్థలను మన మే నిర్మించుకోవాలని “డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాటలను నిజం చేసే క్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సంకల్పంతో మేము ముందుకు రావడం జరిగిందని పేర్కొన్నారు.

# స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యరావు చేస్తున్న మహాయజ్ఞంలో నేను సైతం...



బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి: మహోన్నతమైనటువంటి మహాయజ్ఞం చేపట్టిన స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యరావు స్ఫూర్తి ,”మన గొంతుక మన హక్కు” అదేవిధంగా బహుజన రాజ్యాధికారం రావాలంటే మన సంస్థలను మనమే నిర్మించుకోవాలని పిలుపునిచ్చిన డాక్టర్ శివ భాగ్యరావు ఐఆర్ఎస్, వీఆర్ఎస్ యొక్క సంకల్పానికి , నా వంతుగా అంబేద్కర్ టీవీ ఛానల్ శాటిలైట్ ఛానెల్గా మారటానికి నా వంతు మద్దతుగా అంబేద్కర్ 131వ జయంతిని పురస్కరించుకుని ఐదు లక్షల రూపాయల విలువగల షేర్లు కొనగోలు చేశాం. అని గర్వంగా తెలియజేస్తూ ప్రతి బహుజన సోదరులు తమ వంతు గా ,మహనీయుల పేరుతో ఏర్పాటు చేసి నటువంటి అంబేద్కర్ టీవీని ముందంజలో తీసుకురావడంలో మరిముఖ్యంగా శాటిలైట్ చానల్ గా రూపాంతరం చెందే విషయంలో సమిష్టిగా కృషి చేసి మహనీయుల త్యాగాలను మాస్టర్ కీ టివి ఛానల్లో పూలే, అంబేద్కర్, గౌతమ బుద్ధుడుని చానల్ “లోగో” గా చేసుకొని 24 / 7గంటల పాటు బహుజన సమస్య పైన స్పందించే విధంగా ముందుకు రావాలని కోరుకుంటూ డాక్టర్ శివ భాగ్య రావు చేపట్టిన ఈ మహాయజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాను.

## శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న కొవ్వలి



నరసాపురం, ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని మెయిన్ రోడ్డు కుమ్మరవీధి శ్రీరామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. బుధవారం నిర్వహించిన స్వామివారి సూర్యప్రభ ఉత్సవంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఎన్నారై కొవ్వలి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ పాలకవర్గం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రామ్మోహన్ నాయుడు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగారాల శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన గుమ్మనూరు జయరాం



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి 13 ఏప్రిల్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల శాఖా మంత్రిగా గుమ్మనూరు జయరాం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు బుధవారం ఉదయం 9.గం.లకు అమరావతి సచివాలయం మూడవ బ్లాకులో ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా తనకు రెండోసారి అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని చెప్పారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమానికి మరింత కృషి చేస్తానని మంత్రి గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఫ్యాక్టరీల డైరెక్టర్ చంద్ర శేఖర్ వర్మ,రాష్ట్ర బాయిలర్ల డైరెక్టర్ ఉమా మహేశ్వరరావు,గుంటూరు జిల్లా సహాయ లేబర్ కమీషనర్ సుభాని తదితరులు మంత్రికి పూలగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంకా ఈకార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిపి మండల్ వర్ధంతి కార్యక్రమంలో ఘన నివాళి అర్పించిన బిసి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక చిట్టినగర్, బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆఫీసు నందు మండల్ కమిషన్ చైర్మన్ మాజీ బీహార్ ముఖ్యమంత్రి ప్రముఖ పార్లమెంటేరియన్ అయినా బిపి మండల్ వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు అధ్యక్షులు ఎన్ వి రావు ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు బీసీ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బాయాన శేఖర్ బాబు బీసీ నాయకులు తమ్మిన గంగాధర్ తదితరులు పాల్గొని బిపి మండల్ చేసిన సేవలను గుర్తు తెచ్చుకొని వారికి నివాళు లర్పించడం జరిగింది ఆనాటి జనతా ప్రభుత్వం మురార్జీ దేశాయ్ ప్రముఖ పార్లమెంట్ సభ్యులు బీపీ మండల్ సామాజిక విద్య వెనుకబాటు తనాన్ని పరిశీలించి నివేదిక ఇమ్మని కోరగా ఇచ్చిన నివేదికను తదుపరి వి.పి.సింగ్ ప్రధానమంత్రి గా ఉన్నప్పుడు ఆ నివేదిక అమలు పరచడం వల్ల ఈనాటి ఓ బి సి రిజర్వేషన్ అనగారిన వర్గాల కు సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి 52 శాతం జనాభా ఉన్నప్పటికీ 27శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పేర్కొనడం వలన అమలు పర్చడం జరుగుతుంది . బీసీ లందరూ బీపీ మండల్ ని కలకాలం గుర్తుంచుకోవాలని అధ్యక్షులు. ఎన్ వి రావు తెలిపారు. ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు మాట్లాడుతూ 40 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడే ఆయన ఆత్మకు శాంతి కలుగు తుందని ఆయన రికమండేషన్ లో 40 శాతం అని పేర్కొన్నారు.

## కార్మిక హక్కులకోసం, భద్రత కోసం ఐక్యంగా పోరాడండి

**చిట్టి పాటి వెంకటేశ్వర్లు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**



నుజివీడు,ప్రజాపాలన ప్రతినిధి : నూజివీడులో జరిగిన టైల్స్ ఫెడరేషన్ జనరల్ బాడీలో చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేటీకరణ కు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం, భద్రత కోసం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈరోజు నూజివీడు యూనియన్ ఆఫీసు ఆవరణలో జరిగిన టైల్స్ యూనియన్ విస్తృత కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కుల పై దాడి మరింతగా పెరిగిందని కార్పొరేట్లకు యాజమాన్యాలకు మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తున్నదని విమర్శించారు. 44 చట్టాలను రద్దు చేస్తూ 4 కోడ్స్ లు గా మార్చి కార్మికులను యాజమాన్యాలకు అనుకులంగా మార్చడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఈ సభలో లో ఐఎఫ్ టి యు సీనియర్ నాయకులు జే. సీతారామయ్య మాట్లాడుతూ తెలంగాణలోనూ ఆంధ్రలోనూ పెంకు కార్మికుల హక్కులకోసం యాజమాన్యానికి వ్యతిరేకంగా గట్టిగా నిలబడి కార్మిక సంఘాల సమాఖ్య పోరాడిందని ఈ క్రమంలో అరెస్టులకు కేసులకు ఐ ఎఫ్ టి యు భయపడలేదని గుర్తుచేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి రామ్ సింగ్ ప్రధాన కార్యదర్శి ఎస్కే మదార్ ,ఎల్. కుటుంబరావు , ఏపూరి వీరభద్రం రామకృష్ణ, రాంబాబు, పార్వతి తదితరులు పాల్గొన్నారు .ఎం. యేసుని టైల్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా మదర్ ని టైల్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా 17 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్13: ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆద్వర్యంలో క్లబ్ వి సి సభ్యులు వి. రవికుమార్ వితర్నతతొ కరుణ పీఠం వృద్ధ ఆశ్రమంలో ని వృద్దులకు పండ్లు,నెలవారీ పచారిసరకులు,బియ్యం,కూరగాయలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు దండమూడి సీతారామ స్వామి, ఫౌండర్ ప్రెసిడెంట్ లోయ ఈశ్వర వేంకటేశ్వర రావు, కొసాధికారి చింతా దుర్గా రామకృష్ణ, ప్రాజెక్ట్ చైర్మెన్ బొప్పన కుటుంబరావు, బొగ్గవరపు తిరుపతయ్య, లింగం చిట్టిబాబు, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యన్నారాయణ, చందన వేణు,బత్తిన సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్పందనలో ఫిర్యాదులకు సత్వర పరిష్కారం



భీమవరం, ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) :స్పందన కార్యక్రమంలో అందిన ఫిర్యాదులకు సంబంధించి నాణ్యమైన సేవలు నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి జిల్లా అధికారులు. డివిజన్, మండలస్థాయి అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్సులో ఆమె మాట్లాడుతూ గ్రామం, వార్డు సచివాలయం, మండల కార్యాలయాలకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు పరిష్కరించిన సమస్యలన్నిటిని ఆన్లైన్లో పరిశీలించడం జరుగుతుందని ఎవరైనా సమస్యకు సరైన పరిష్కారం చూపకపోయినట్లైతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. గ్రామ, వార్డు సచివాలయాలలో వివిధ రకాల సేవలు చాలా తక్కువగా అందిస్తున్నారని వాటిని మెరుగు పరచాలని ఆమె సూచించారు. మంగళవారం ఒక్కరోజే మీ సేవలో 831 సర్వీసులు నమోదు అయ్యాయని, గ్రామ, వార్డు సచివాలయంలో 43 సేవలు మాత్రమే నమోదయ్యాయని ఆమె అన్నారు. ప్రతీ గ్రామ, వార్డు సచివాలయంలో అన్నిరకాల సేవలు పొందేవిధంగా ప్రజలను చైతన్యవంతులు చేయాలని అన్నారు. జిల్లాలో వన్ టైం సెటిల్మెంటుకి సంబంధించి 15 ,836 రిజిస్ట్రేషన్లు పూర్తి చేశారని అందులో 6 ,511 మాత్రమే డీజిటల్ సిగ్నేచర్ చేశారని ఆమె అన్నారు. డిజిటల్ సిగ్నేచర్లు చేయడం వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా డిజిటల్ సిగ్నేచర్ చేయడానికి ఇబ్బంది ఉన్నట్లయితే స్క్రీన్ షాట్ పెట్టినట్లయితే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ జె వి మురళి, నర్సాపురం సబ్ కలెక్టర్ సి విష్ణుచరణ్, జిల్లా అధికారులు, భీమవరం ఆర్డిఓ దాసి రాజు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు .

## జయలక్ష్మి కో ఆపరేటివ్ సొసైటీ వద్ద బాధితుల నిరసన

**డిపాజిట్లు తక్షణం చెల్లించాలని డిమాండ్**
**ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి:ది జయలక్ష్మి కో ఆపరేటివ్ సోసైటీలో డిపాజిట్ చేసిన తమ సొమ్మును తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బాధితులు ఆందోళన బాట పట్టారు. స్థానిక టి-నగర్లో ఉన్న ది జయలక్ష్మి కోపరేటివ్ సొసైటీ బ్యాంకు వద్ద డిపాజిట్ దారులు నిరసన తెలియచేసారు. ఈ సందర్భంగా బాధితులు మీడియాతో మాట్లాడుతూ జయలక్ష్మి కోపరేటివ్ సొసైటీలో చిన్న చిన్న వ్యాపారస్థులు, చిరుద్యోగులు, రిట్కెర్డ్ ఎంప్లాయిస్ అందరూ నగరంలో ఉన్న అన్ని బ్రాంచీలలో కలిపి సుమారు 100 కోట్ల రూపాయల వరకు డిపాజిట్ చేసినట్లు తెలిపారు. ఎంతో కష్టపడి రూపాయి, రుపాయి కూడపెట్టి కొద్దిగా ఎక్కువ వడ్డీ వస్తుందన్న ఆశతో రిట్కెరయ్యాక వచ్చిన సొమ్ములన్నీ బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. గత కొంత కాలంగా జయలక్ష్మి కో ఆపరేటివ్ సొసైటీలో నెల నెల వడ్డీలు సక్రమంగా చెల్లించక పోవడంతో అనుమానం వచ్చి యాజమాన్యానికి తెలియ చేసినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో మాకు రావలసిన సకాలంలో ఇవ్వాల్సిన వడ్డీ సొమ్ములు కూడా ఇవ్వకపోవడంతో అనేక మంది వృద్ధులు అనారోగ్యంతో, పస్తులతో బాధ పడుతున్నారన్నారు. ఈ విధంగా తమకు అన్యాయం చేసిన బ్యాంకు పాలక వర్గం ప్రతినిధులు ఎక్కడ వున్నా తక్షణం వారిని అరెస్టు చేసి తమ డిపాజిట్ల సొమ్మును రాబట్టాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయకపోతే కుటుంబాలతో సహా ఆత్మహత్యలే శరణ్యమని ఆందోళన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు పట్టించుకుని న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతుల మీదుగా మజ్జిగ చలివేంద్రం ప్రారంభం




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఎండ తీవ్రతల దృష్ట్యా వడదెబ్బ తగలకుండా ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో గవర్నర్ పేట జె.డి.హాస్పిటల్ రోడ్డు కార్నర్ జైహింత్ కాంప్లెక్స్ వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారభించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. శరీరంలో నీటి సమతుల్యత కాపాడుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఇందుకోసం నీటి శాతం ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిదన్నారు. వేసవి దృష్ట్యా పాదచారుల దాహార్తి తీర్చేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని.. ఈ చలివేంద్రాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు ఎం.వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్, సెక్రటరీ బ్రహ్మానందం, ఏపీ సెక్రటరీ కమల్ నయన్ బంద్, రాష్ట్ర నాయకులు రామయ్య, నార్పత్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేసి... జగన్‌ను మరోసారి సీఎం చేయాలి: డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి, : నరసరావుపేట మండలం లింగంగుంట్ల గ్రామంలోని శంకర భారతి పురం హైస్కూల్ లో జరిగిన గ్రామ వలంటీర్ల సన్మాన కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్రా అవార్డులను ప్రధానం చేశారు. అనంతరం వారికి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన శ్రీనివాస రావు గారు, ఎండివో బూసి రెడ్డి గారు, లింగంగుంట్ల, అల్లూరి వారి పాలెం, ఇక్కుర్రు, పాలపడు, రావిపాడు గ్రామ సర్పంచ్లు, ఎంపిటిసిలు, ఇంఛార్జిలు గ్రామాల పెద్దలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల ద్వారా గడప వద్దకే పాలన ఇవాళ తీసుకురావడం జరిగింది అన్నారు. ఏ పథకాన్ని అయినా లబ్ధిదారులకు అందించడంలో నిష్పక్షపాతంగా సేవలు అందిస్తున్న వలంటీర్లను అభినందించే మహోత్తర కార్యానికి నరసరావుపేట వేదికగా శ్రీకారం చుట్టిన సీఎం కి ధన్యవాదాలు తెలిపారు. కరోనా కష్టకాలంలో కూడా సేవలు అందించిన వాలంటీర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. లివాలంటీర్ల వ్యవస్థను ఘోరంగా విమర్శించిన వ్యక్తి చంద్రబాబు.. అధికారంలోకి వస్తే వ్యవస్థనే లేకుండా చేస్తారని అన్నారు. 2024లో వైసిపి గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలి అన్నారు. నరసరావుపేటలో జరిగిన వాలంటీర్ల సన్మాన కార్యక్రమంలో సీఎం జగన్ ఎన్నికల శంఖారావం పూరించారు అని అన్నారు.

## పేరంటాలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



ఉండి, ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి మండలం వెలివర్రు గ్రామదేవత శ్రీ వీర పేరంటాలమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంతెన రంగరాజు మాట్లాడుతూ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఉగాది పండుగరోజు నుండి నేటివరకు రూ. 3,90,865 రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిందని వారు తెలిపారు ఈకార్యక్రమంలో ఆలయ మేనేజర్ రుద్రరాజు ఫణికిషోర్ వర్మ, ఆలయ కమిటీ సభ్యులు ముదునూరి వీర్రాజు, గొట్టుముక్కల జానకిరామరాజు, తలపల చెంచులక్ష్మి, బిరుదుకోట బాల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## త్యాగరాజ గాన సభ లో జీవిత సాఫల్య పురస్కారం ఉగాది బంగారు నంది పురస్కారం తీసుకొన్న మద్దాళి




చీమకుర్తి(ప్రజాపాలన) : ఉగాది సందర్భంగా సిరాజ్ డాన్స్ అకాడమీ హైదరాబాద్ వారు నిర్వహించిన జాతీయ ఉగాది 2022.కార్యక్రమం త్యాగరాయ గాన సభ లో ఘనంగా జరిగింది. ఈ ఉగాది పురస్కారాలు సందర్భంగా చీమకుర్థి కి చెందిన శ్రీ అభయ సేవా ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాలి మాధవరావు కి ఉగాది బంగారు నంది పురస్కారం తో పాటు జీవిత సాఫల్య పురస్కారం బీసీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్య అతిథి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు దైవాగ్న శర్మ సరస్వతీ ఉపాసకులు,కొత్త కృష్ణవేణి శ్రీనివాస్ సంఘ సేవకురాలు,డాక్టర్ అనిత రెడ్డి సంఘ సేవకురాలు,వి.శరత్ బాబు డైరెక్టర్,ఉమా నేహా సినిమా సింగర్,శిరీష సీరియల్ హీరోయిన్,డాక్టర్ మల్లెపూల వెంకట రమణ బి జె పి కల్చరల్ సెల్ కన్వీనర్ ,రఘు అరికెపుడి ప్రెసిడెంట్ విన్నర్ ఫౌండేషన్ అతిథులుగా వచ్చిన మద్దాలి కి అభినందించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మద్దాలి మాధవరావు ని సన్మానించుకోవడం ఆనందంగా వుంది అని సిరాజ్ డాన్స్ అకాడమీ అధ్యక్షులు సిరాజ్ మాస్టర్ అన్నారు. సిరాజ్ డాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**గురువారం 14, ఏప్రిల్ 2022**


## విద్యాభారత దార్శనికుడు

మానవ హక్కుల సమర్థకుడిగా, మానవ స్వేచ్ఛ కోసం, హుందాతనం కోసం పోరాడిన యోధుడిగా ప్రఖ్యాతి గాంచిన వ్యక్తి డాక్టర్ అంబేడ్కర్. ఆయన ఒక విప్లవాత్మక సంఘసంస్కర్త. భారతదేశ రాజకీయ మేధావులలో ఒకరైన డా. భీమ్‌రావ్ అంబేడ్కర్ తన జీవిత పర్యంతం సమాజంలోని అణగదొక్కబడిన వర్గాల అభ్యున్నతికై పోరాడినవాడు మాత్రమే కాదుబీ న్యాయవంతమైన, మానవత్వంతో కూడిన పౌర సమాజాన్ని నిర్మించడానికి, ఆధునికీకరించడానికి తాత్వికమైన పునాది వేసిన మహనీయుడు. అంబేడ్కర్ 1891, ఏప్రిల్ 14వ తేదీన ఒక అంటరాని కుటుంబంలో జన్మించాడు. తల్లి భీమ్‌బాయి, తండ్రి రాంజీ సక్పాల్. తిలక్, కార్వే వంటి గొప్ప దేశభక్తులు, యోధులు పుట్టిన మహారాష్ట్రలోని కొంకణ్ ప్రాంతానికి చెందినవాడు అంబేడ్కర్. ఆయన పూర్వీకులు మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలోని అంబవాడ గ్రామానికి చెందినవారు. వారి కుటుంబం ఆ గ్రామంలో కొద్దో గొప్పో ప్రాముఖ్యత కలిగి ఉండేది. అంబేడ్కర్ తాత యాలోజి సక్పాల్ ఒక విశ్రాంత సైనికుడు. వారు 'మహర్' కులానికి చెందినవారు. అంటరాని కులాలలో మహర్లు బలశాలులు, తెలివైనవారు, ధైర్యస్థైర్యాలు కలవారు, నాయకత్వ లక్షణాలు కలవారిగా ప్రస్తుతి గాంచినవారు. అంబేడ్కర్ కుటుంబంలో భక్తి సంప్రదాయానికి చెందిన కబీర్‌దాస్ ఆలోచనాధార ఉండేది. కబీర్‌దాస్ శాఖోపశాఖలుగా విస్తరించిన కులాలను గాని, వాటిలోని అసమానతలను గాని నమ్మలేదు. మానవీయ గుణాలైన కారుణ్యం, దానశీలత, ఓర్పు, భగవంతునికి సమర్పణ వంటి వాటిమీద కబీర్ భక్తి సంప్రదాయం ఆధారపడింది. ఏ కులంలో పుట్టినా భగవంతుని ఆరాధనలో అందరూ సమానమే అని చెప్పే కబీర్ సంప్రదాయాన్ని నమ్మిన కబీర్ అనుయాయులు కులతత్వాన్ని పూర్తిగా విస్మరించారు. అంబేడ్కర్ జీవితపర్యంతం కులీనులైన హిందువులను, వారి నాయకులను దుయ్యబట్టారు. మేధావిగా తనను తాను సంతృప్తిపరచుకోవడానికి కాకుండా వారిలో జ్ఞానోదయం కలిగించడానికే ఆయన పాటుపడ్డాడు. తమ సోదరులైన శూద్రులు, అస్పృశ్యుల పట్ల కులీనులు ప్రవర్తించే తీరు, వారి దృక్పథం తప్పు అని విడమర్చి చెప్పేందుకు ఆయన ప్రయత్నించారు. అయితే ఆయన ఆకాంక్షను చాలామంది తప్పుగా అర్థం చేసుకున్నారు. మానవతా దృక్పథంతో, మానవ హక్కుల ఆధారంగా హిందూమతాన్ని ప్రక్షాళన చేసి నిజమైన ఆధ్యాత్మికతను స్థాపించాలన్నదే అంబేడ్కర్ అభిలాష. నిజానికి ఏ మతం మీదా, ముఖ్యంగా హిందూమతం మీద ఆయనకి వ్యతిరేకత లేదు. మతం మనిషి సేవలో తరించాలి గాని మనిషి మతం సేవలో బానిసకారాదన్నది ఆయన అభిప్రాయం. దళితులకు వారి న్యాయమైన స్థానం లభించాలని, వందలాది సంవత్సరాలుగా పీడించబడి అణగదొక్కబడిన స్త్రీలతో సహా, బలహీనవర్గాలన్నిటికీ తమకు దక్కాల్సిన స్థానం లభించాలని, అదే నిజమైన స్వాతంత్ర్యమని నమ్మిన వ్యక్తి అంబేడ్కర్. కులవ్యవస్థను అంబేడ్కర్ తీవ్రంగా వ్యతిరేకించాడు. కులం నిర్మూలించబడాలని గట్టిగా కాంక్షించి అందుకు ఎన్నో రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచాడు. ఇది సమాజంలో ఒక మౌలిక మార్పుకోసం చేసిన విప్లవాత్మక కృషి. కొన్ని వేల సంవత్సరాలుగా మనదేశంలో సాంఘిక స్థాయితో పాటు వృత్తులు, ఆస్తి, ఉత్పత్తి సంబంధాలు కులం ఆధారంగానే ఉన్నాయి. 'కుల నిర్మూలన' (1936) అనే తన రచనలో హిందూ సామాజిక వ్యవస్థ అయిన వర్ణ, కుల వ్యవస్థలోని అమానుషత్వాన్ని అంబేడ్కర్ బట్టబయలు చేశారు. చాతుర్వర్ణ వ్యవస్థ చాలా విషతుల్యమైన వ్యవస్థ అని, బ్రాహ్మణులు జ్ఞానార్జన, క్షత్రియులు ఆయుధ పాలన, వైశ్యులు వ్యాపారం, శూద్రులు సేవక వృత్తిని చేయాలనడం అసంబద్ధమని, అది ప్రకృతి విరుద్ధమైన ఒక కృత్రిమ వ్యవస్థ అని అన్నాడు. చాతుర్వర్ణం వంటి భ్రష్ట వ్యవస్థ ప్రపంచంలో మరెక్కడా లేదనీ, అది ప్రజలను జీవచ్ఛవాలుగా మారుస్తుందనీ, ఇందులో వ్యక్తి గుణగణాలు, శక్తి సామర్థ్యాలను కులంతో సంబంధం లేకుండా గుర్తించడం ఉండదన్నాడు. హిందువులలో సిక్కులు, ముస్లింలలాగా సోదర భావం, సమైక్య భావం, సహకార భావం లేవనీ, కులవ్యవస్థ వల్లనే వారిలో సంఘటిత శక్తి లేదనీ, కాబట్టి హిందువు ఏకాకిగా, బలహీనుడుగా, పిరికివాడుగానే ఉంటాడనీ, కులవ్యవస్థలో విభిన్న స్థాయిలలో అందరూ బానిసలే అని చెప్పాడు. కులవ్యవస్థను మార్చకపోతే ఏవిధమైన అభ్యుదయాన్ని సాధించలేరంటాడు. కులం పునాదుల మీద దేన్నీ నిర్మించలేరు. ఒక జాతినీ నిర్మించలేరు, ఒక నీతినీ నిర్మించలేరు అని చెప్పాడు. అంబేడ్కర్ మనువును, మనువు ఏర్పరచిన హైందవ సామాజిక వ్యవస్థను అతి తీవ్రంగా విమర్శించాడు. మనువు సిద్ధాంతాలను ఆయన పూర్తిగా తెగనాడడమే కాక, వాటిని తృణీకరించారు. అంబేడ్కర్ ఇలా రాశారు: 'సామాజిక హక్కులకు సంబంధించి మనుస్మృతికన్నా హీనమైన న్యాయసూత్రాలు మరొకటి ఏవీ లేవు. సామాజిక అన్యాయం గురించి ఎక్కడ, ఏ సంఘటనను పేర్కొన్నా అది మను సూత్రాల ముందు వెలవెలబోతుంది'. సామాజిక వ్యవస్థీకరణకు మనువు ప్రతిపాదించిన పథకాన్ని తీవ్రంగా విమర్శిస్తూ "అసలీ మనువు ఎవర"ని ప్రశ్నిస్తాడు అంబేడ్కర్. 'సమాజాన్ని ఇలా ఏమాత్రం గాలి కూడా చొరబడని విభాగాలుగా విభజించే అగత్యం ఏమొచ్చింది? ప్రజలకు అటువంటి అమానుషం, అనాగరికమైన సూత్రాలను నిర్దేశించే అధికారం అతనికి ఎవరు ఇచ్చారు? ప్రజలు అటువంటి ప్రజాస్వామ్య విరుద్ధ అశాస్త్రీయ, అసంబద్ధమైన సూత్రాలను ఎలా అంగీకరించారు? అటువంటి మతిమాలిన వ్యవస్థకు ఎలా బలైపోయారు?' అని అయన ప్రశ్నించారు. అంబేడ్కర్ తన ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరారు. అక్కడి నుంచే ఆయన తన పోస్టు గ్రాడ్యుయేషన్, ఆ తరువాత పిహెచ్.డి డిగ్రీలు పొందారు. జాన్ డివే వద్ద శిష్యరికం చేశారు. జాన్ డివే అప్పటికే ప్రముఖ తత్వవేత్తగా, తార్కికుడిగా పేరున్న మేధావి. అమెరికా విద్యావ్యవస్థపై, సంస్కృతిపై అనేక రచనలు చేసిన డివే ఉదారవాద దృక్పథం అంబేడ్కర్‌ను విశేషంగా ప్రభావితం చేసి ఉంటుంది. అంబేడ్కర్ కేవలం కలల్లో మునిగి తేలిన మనిషి కాదు. కన్న కలల్ని నిజం చేయడం కోసం ఎన్ని అడ్డంకులున్నా పోరాడిన యోధుడు. అందరికీ విద్య విషయంలో రాజకీయ చైతన్యం కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తి. 1936లో 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీని' స్థాపించినప్పుడు తమ పార్టీ అందరికీ ఉచిత విద్య కోసం పోరాడుతుందని ఆయన స్పష్టంగా చెప్పారు. అంతేకాక 1937 ఎన్నికల ప్రణాళికలో కూడా నిర్బంధ ఉచిత విద్య కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. విద్యావ్యాప్తి కోసం సామాజిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కృషిచేయాలని, అది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే అనుకోరాదని ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు ఒక సామాజిక సేవగా విద్యావ్యాప్తికి పూనుకోవాలని, అప్పుడే సంపూర్ణ విద్యావ్యాప్తి సాధ్యమని భావించారు. భారతదేశాన్ని దేశంలోని వివిధ రాజ్యాలనీ, దేశీయ చక్రవర్తులు పాలించటానికీ, బ్రిటిష్ వలసవాదులు పాలించటానికీ వ్యత్యాసం ఉందనీ మార్క్స్ భావిస్తారు. మిగిలిన వారెవ్వరూ భారతీయ గ్రామంలోని 'పారంపర్య శ్రమ విభజన'ను మార్చలేకపోవచ్చు కానీ, తేరిపార చూస్తే, భారతదేశం కూడా భారతీయ గ్రామం లాగానే ఉంటుంది. ఆ మాట కొస్తే భారతీయుడు ఎక్కడికి వెళ్ళినా గ్రామాన్ని వెంటబెట్టుకుని పోతాడు. నేడు అమెరికాతో పాటు, పలు అభివృద్ధి చెందిన దేశాలకు 'సవర్ణ భారతీయులు' వెళ్ళారు. అక్కడ యథావిధిగా కుల సంఘాలు పెట్టిస్తారు. అంటే అక్కడ గ్రామాన్ని ప్రతిష్ఠింప చేస్తారు. భారతదేశ సమాజంలోని అసమానతలు తగ్గించేందుకు పౌరులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకూ కృషిచేసిన మేధావిగా, సామాజిక ధార్మిక రాజకీయ యోధునిగా, సమవర్తిగా, భారత రాజ్యాంగ రచయితగా వలస యుగానంతర ప్రపంచ నిర్మాతలలో అంబేడ్కర్ అగ్రగణ్యుడు.

## "అంబేద్కర్ జన్మదినం సాక్షిగా రిజర్వేషన్లకు తూట్లు"...

మనువాదులు అనాదిగా భూమిపై ఆధిపత్యం కల్గి రాజ్యాలనేలే క్షత్రియ వర్గాన్ని, వ్యాపారం చేసే వైశ్య వర్గాన్ని, రూపాంతరం చెందిన పెట్టుబడిదారీ వర్గాన్ని, వీరికి దుష్ట సలహాల నిచ్చే భూసురులు అనబడే బ్రాహ్మణ వర్గాన్ని, నెత్తికెక్కించుకుని మిగిలిన శూద్రవర్ణాలుగా పిలువబడే నేటి వెనుకబడిన వర్గాలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలుగా వర్గీకరించబడుతున్న జాతుల (చాతుర్వర్ణ వ్యవస్థలో పాదాల నుండి పుట్టిన వారుగా పిలవబడుతున్నవారు) ను కొద్ది కొద్దిగా అధఃపాతాళానికి తొక్కుతూనే ఉన్నారు. ఈ తెగ ఆది నుండి చిన్న చిన్న ప్రలోభాలకు లొంగిపోతూ, ఏమాత్రం ఐక్యత లేకుండా బానిస వ్యవస్థలో బానిసలుగా బ్రతికారు. నేటి సమాజంలో నిరంతరం పెట్టుబడిదారీ వర్గ పాదాల చెంత చావలేక, బ్రతకలేక బ్రతుకీడుస్తున్నారు. నేటి సమాజంలో 85 % గా ఉన్న ఆ జనాభా అభ్యున్నతి కోసం సమాజంలో వారు సమానావకాశాలు పొందాలని, మిగిలిన 15% గా ఉన్న ఉన్నత వర్గాలతో సమానంగా కలిసి బ్రతకాలనే ఉద్దేశ్యం తోటే బాబా సాహెబ్ అంబేత్కర్ నాయకత్వంలో ఏర్పాటు కాబడిన భారత రాజ్యాంగంలో ఆర్టికిల్ 341 ప్రకారం 1950 నుండి రిజర్వేషన్ విధానం అమలులో ఉంది. గత ప్రభుత్వాలు తమకు ఇష్టమున్నా లేకున్నా , రిజర్వేషన్ లను తొలగించే ధైర్యమూ దమ్మూ లేక కొనసాగించుకుంటు వచ్చాయి. లేకపోతే ఈ సంపన్న వర్గాలతో, వారి తాబేదార్లతో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఎప్పుడో తుంగలో తొక్కి ఉండేవి. ఇప్పటి కేంద్రప్రభుత్వం మను వాదుల కోర్కె తీర్చటం కోసం ఒక కొత్త ప్రణాళిక రూపొందించుకుంది. ప్రత్యక్షంగా రిజర్వేషన్లు రద్దు చెయ్యకుండా ప్రభుత్వ రంగ సంస్థల నన్నింటిని ప్రైవేటి కరించే చర్యలకు పూనుకుంది. ప్రభుత్వ రంగ సంస్థలుంటేగదా ఉద్యోగాల్లో రిజర్వేషన్స్ ఉండడానికి, వాటిని ప్రైవేటు వ్యక్తులకు అమ్మేస్తే పోలా. ఉద్యోగాల్లో రిజర్వేషన్ ప్రక్రియ మూతపడుతుంది. దానితోపాటు తన తాబేదార్ల నందరిని గుత్త కోటీశ్వర్లను చెయ్యవచ్చు. ఒకే గుండుకు రెండు పిట్టలు అంటే ఇదే.



ప్రభుత్వ ఆస్తుల్ని వారు కొనుగోలు చేసే శక్తి లేకపోయినా అవసరమైతే బాంకుల నుండి అప్పులు ఇప్పించి మరి ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా అంటకట్టే ప్రయత్నాలు కొనసాగు తున్నాయి. దేశంలోని పెట్టుబడిదారులే కాకుండా విదేశీ సంస్థలను కూడా ఆహ్వానించి ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ ఉక్కు కర్మాగారం విదేశీ సంస్థ పోస్కో కు ధారాదత్తం చేసే ప్రయత్నం ఒక చక్కటి ఉదాహరణ. దేశీయ పెట్టుబడిదారుడు తనలాభాల్ని దేశ సరిహద్దులు దాటించకుండా దేశంలోనే ఇంకొక పరిశ్రమ నెలకొల్పి మరి కొందరికి ఉపాధి కల్పిస్తారని ఆశపడవచ్చు. కానీ విదేశీ సంస్థలు గతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ లాగా దేశ సంపదనంత సరిహద్దులు దాటించి మనపై స్వారీ చేసే స్థాయికి రాగలరు. మన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఏ ప్రభుత్వ రంగ సంస్థనైనా నష్టాల ఊబిలోనికి నెట్టి అమ్మకానికి సిద్ధం చేస్తున్నారు. ఇక ప్రభుత్వ రంగ సంస్థలలో రిజర్వేషన్స్ ఎండమావులే. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ముఖ్యంగా ప్రస్తుతం రిజర్వేషన్స్ పొందుతున్న అధిక సంఖ్యాక వర్గం పై ఉన్నది. కొద్దిసేపు జాతి మత వైషమ్యాలను పక్కనపెట్టి కార్యోన్ముఖులు కావలసి ఉన్నది. విద్యా వ్యవస్థ ఇప్పటికే సర్వ నాశనం అయింది. ప్రభుత్వ రంగ విద్యాలయాల్లో ఇప్పటికి రిజర్వేషన్ విధానం కొనసాగుతుంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో సరిపడ్డంత ఉపాధ్యాయులను నియమించకుండా వ్యవస్థనే నిర్వీర్యం చెయ్యడం ద్వారా ప్రైవేటు విద్యాలయాలు అభివృద్ధి చెందటానికి దోహదపడుతున్నాయి. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యాలయాలు మూత పడటం గాని, లేదా ప్రభుత్వ పారిశ్రామిక రంగం ప్రైవేటు సంస్థలుగా మారుతున్నట్టే ప్రైవేటు విద్యా రంగ సంస్థలుగా రూపాంతరం చెందటం గాని జరుగుతుంది. భవిష్యత్ లో రిజర్వేషన్స్ ఉంటాయిగాని ప్రభుత్వ కళాశాలలు, విద్యాలయాలు ఉండవు. అలాగే రిజర్వేషన్స్ ఉంటాయి గాని ప్రభుత్వ రంగ పరిశ్రమలు లుండవు. ఇక రిజర్వేషన్స్ అమలయేదెక్కడ? ఎలా? చదువుతోనే ప్రశ్న ఉద్భవిస్తుంది. చదుకొనేవారు పెరిగేకొద్దీ ప్రశ్నలు పుట్టుకొస్తూనే ఉంటాయి. అందుచేత 85% గా ఉన్న ప్రజానీకానికి చదువుకోడానికి బడులకంటే మతం మత్తులో తేలి ఆడటానికి వీలైన గుడులు కట్టే ప్రయత్నంలో ఉన్నాయి ప్రభుత్వాలు. నేటి ప్రభుత్వాలు ప్రశ్నించేవారన్నా, ప్రశ్నలన్న భయపడి, ప్రశ్నించేవారిని ఏదో కేసుల్లో ఇరికించి జైళ్లలో కుక్కి, కేసులు విచారణకు రాకుండా చూస్తున్నారు. చివరకు జైళ్లలోనే విచారణ కాలంలోనే చనిపోయేవరకు తెస్తున్నారు. ఇది ఈనాడున్న ప్రభుత్వమే కాదు. గత కాలపు ప్రభుత్వాలు చేశాయి. అయితే ఇటీవల కాలంలో ఇవి బాగా ఎక్కువయ్యాయి. సమాజం గురించి తెలుసుకోనే ముందు నీ గురించి నీవు తెలుసుకో. నీవుసామాన్యునివి కావు. ఆదిమ సమాజం నుండీ నేటివరకూ, నిప్పుని కనిపెట్టిన ప్పటి నుండి నేటివరకు ఈ శ్రమ పరికరాల ఉత్పత్తిలో నీ పాత్ర ఆమోఘమైనది. మడిలో నీవే, బడిలో నీవే, గనిలో నీవే, కర్మాగారంలో నీవే. అందరము తినే తిండిగింజలోనూ నువ్వున్నావు. వాడే వస్తువులో నువ్వున్నావు. "ఇందుగలడం దులేవని సందేహము వలదు. ఎందెందు వెదకి చూసిన అందందే గలవు". మహానుభావా! నీ గురించి తెలుసుకో, నిన్ను నువ్వు ప్రశ్నించుకోవటం మొదలుపెట్టు. సమాజాన్ని ప్రశ్నించు, సమాధానాలు రాబట్టు. ఇంతవరకు ఈ సమాజం నాకేమి చేసిందని కాదు. నేనీ సమాజానికేమిచేశానని ప్రశ్నించుకో. నీశక్తి సామర్థ్యాలు పరీక్షించుకో, అప్పుడు అర్థమవుతుంది. ఇన్నాళ్ళు నీవెంత నష్టపోయావో!బాబా సాహెబ్ అంబేత్కర్ పుణ్యమా అని రాజ్యాంగం ద్వారా మనకు సంక్రమించిన ఓటుహక్కు సామాన్యమైంది కాదు. ఎన్నికల్లో నిలిచిన అభ్యర్థుల తలరాతలు తారు మారు చెయ్యగలిగిన వజ్రాయుధం. దాని విలువ తెలియక, (తెలుసుకోక) రాజకీయాలే వృత్తిగా పెట్టుకొని జీవిస్తున్న పరాన్న జీవుల ప్రలోభాలకు లొంగి, మన ఓటును వారికిచ్చి, వారిచ్చే కాసులు, మద్యం తీసుకొని మన జీవితాల్ని మనమే నరక కూపంలోకి నెట్టుకుంటున్నాము. మనం మారాలనుకోకుండా, మనం మారకుండా ఉన్నన్నాళ్లు ఎన్ని రిజర్వేషన్లు ఉన్న మన జీవితాలు బాగుపడవు.

**బంగారు వి బి ఆచార్యులు**
**98495 79569.**

## జయహో బాబా సాహెబ్ అంబేద్కర్!!

అణగారిన ప్రజలకు ఇలవేల్పు
అట్టడుగు బ్రతుకులకు కోసమెరుపు
అలుపే ఎరుగని నిరంతర శ్రామికుడు
అధ్వాన్నభరిత ఈ సమాజంలో
అందరివాడుగా, అందరికోసం
అన్ని వర్గాల సంక్షేమం కోసం
అణగారిన కులాల విముక్తి కై
అద్వితీయ పోరాటం చేసేందుకు
అతనో ఉదయించిన ధ్రువతార !
అనుక్షణం పుస్తక పఠనంతో
అణువణువునాపై చదువులు చదవాలని
ఆకాంక్షను నింపుకుని

అత్యంత ప్రతిభ కలిగిన మేధస్సు
అలుపే ఎరుగని ధీరత్వంతో
అఖండాలు దాటి విజ్ఞానార్జన చేసి
ఆ విజ్ఞానంతో ఈదేశంలోని
అంటరానితన మనే మైలను
అంట కడిగేసినవైద్యుడు
అందరూ మనుషులేనని
అందరూ సమానమే నని
అందరికీ స్వేచ్ఛ ఉంటుందని
అన్ని దేశాల రాజ్యాంగాలను
అవపోసన పట్టి
అద్భుతమైన రాజ్యాంగాన్ని
ఈదేశానికి రాసిన గొప్ప మేధావి,
సంఘసంస్కర్త, హేతువాది, ఆర్థిక వేత్త,
న్యాయ కోవిదుడు, తత్వవేత్త, రాజ్యాంగ
నిపుణులు, రాజకీయ
నాయకుడు..భారతరత్న..
అతనే బాబా సాహెబ్ భీమ్ రావ్
అంబేద్కర్.

**ఆ మహోన్నత విజ్ఞాన శిఖరానికి**
**131వ జన్మదిన శుభాకాంక్షలు**
**-రవి కుమార్ కంచర్ల.**
**ఫౌండర్ ప్రెసిడెంట్,**
**దళిత విజ్ఞాన వేదిక.**

# దౌత్య విజయం!

రష్యాచమురు కొనుగోలు విషయంలో భారతదేశాన్ని ఫలానావిధంగా వ్యవహరించమంటూ తాము ఎంతమాత్రం కోరలేదని, రష్యా, ఉక్రెయిన్‌లతో ముడిపడిన ప్రతీ అంశంలోనూ భారత్ పూర్తిగా తనకు నచ్చిన నిర్ణయమే తీసుకుంటుందని శ్వేతసౌధం అంటోంది. భారత ప్రధాని నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మధ్య జరిగిన వర్చువల్ సమావేశం ఉభయదేశాలనూ మరింత సన్నిహితం చేసిందే తప్ప, దూరాన్ని పెంచలేదని వైట్‌హౌస్ చెబుతోంది. ఉభయదేశాల టూ ప్లస్ టూ మంత్రులస్థాయి చర్చల్లో అమెరికా ఒత్తిళ్ళకు భారత్ తలొగ్గకపోవడం, మనదే పైచేయిగా ఉండటం దేశవాసులను సంతోషపెడుతోంది. రష్యాచమురు కొనుగోలు విషయంలో విదేశాంగమంత్రి జయ శంకర్ కుండబద్దలుకొట్టేయడం విపక్షాల ప్రశంసలనూ అందుకుంది. 'భారత్ కొంటున్న చమురు మీద అంత దృష్టిపెడుతున్న మీరు, ముందు యూరప్ సంగతి చూడండి. ఇంధనభద్రత మా హక్కు. రష్యానుంచి యూరప్ ఓ మధ్యాహ్నంపూట కొంటున్నదానికంటే భారతదేశం నెలకుసరిపడా కొనుక్కుంటున్నది ఎంతో తక్కువ' అని జయశంకర్ జవాబిచ్చారు. ఇక, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఇచ్చిన వివరణలు, వ్యాఖ్యలు గతంలో చేసినవే. హింస ఆగాలనీ, దౌత్యానికి మద్దతిస్తామనీ, అవసరమైతే మధ్యవర్తిగా ఉంటామనీ మరోమారు ఉద్ఘాటించారాయన. ఇక, రష్యాతో ఆయుధ ఒప్పందాలకు దూరంగా ఉండాలన్న అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ సూచనకుకానీ, భారత్‌లో మానవహక్కుల ఉల్లంఘనలను నిశితంగా గమనిస్తున్నామన్న హెచ్చరికకు కానీ స్పందించాల్సిన అవసరం లేదని భారత్ నిర్ణయించుకుంది. మోదీనీ, భారతదేశాన్నీ విమర్శించడానికి మీకు నోరురావడం లేదా అని ప్రతినిధుల సభకు చెందిన ఇల్హాన్ ఓమర్ ఇటీవల ప్రశ్నించిన నేపథ్యంలో బ్లింకెన్ ఈ అంశాన్ని ప్రస్తావించి ఉండవచ్చు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య విషయంలో భారతదేశ తటస్థ వైఖరిపై అమెరికా ఆచితూచి స్పందిస్తున్నది. భారత్ మీతోనే ఉంటుందా? అని విలేఖరులు వేసిన ప్రశ్నకు బైడెన్ జాగ్రత్తగా సమాధానం చెప్పారు. భారతదేశం బుచా ఊచకోతల తరువాత రష్యాకు వ్యతిరేకంగా బలంగా నిలబడిందని, ఉక్రెయిన్‌కు సాయం చేస్తోందనీ అమెరికా అధికారులే గుర్తుచేస్తున్నారు. చమురు కొనుగోళ్ళను పెంచబోమన్న హామీ ఏమైనా భారత్ నుంచి సాధించారా? అన్న విలేఖరులు ప్రశ్నకు వైట్ హౌస్ సెక్రటరీ ఆ విషయాన్ని మోదీ చూసుకుంటారనీ, రష్యానుంచి ఇండియా కొంటున్నది తన చమురు అవసరాల్లో రెండుశాతం మాత్రమేననీ, అమెరికానుంచి పదిశాతం కొంటున్నదని చెప్పుకొచ్చారు. రష్యాకు వ్యతిరేకంగా తాము విధించిన ఆంక్షలను వమ్ముచేయడానికి ఎటువంటి ప్రయత్నాలు జరిగినా పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని అమెరికా డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్ దలీప్ సింగ్ ఇటీవల ఘాటుగా మాట్లాడి భారత్ మనసు నొప్పించిన విషయం తెలిసిందే. ఉభయదేశాలూ తమకు సమష్టిలక్ష్యాలున్నాయనీ, వాటిని సాధించాలన్న దృఢ సంకల్పం ఉన్నదని ప్రకటించుకొని రక్షణసహా పలు కీలకరంగాల్లో సహకారాన్ని కాంక్షించాయి. రక్షణ ఉత్పత్తుల తయారీలో అమెరికా కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టాలని భారత్ కోరుతోంది. రష్యానుంచి ఆయుధాల కొనుగోలు తగ్గించుకొనే పక్షంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు సిద్ధమని అమెరికా అంటోంది. అంతరిక్షం, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి అంశాల్లోనూ, ప్రాంతీయస్థాయిలో శాంతి సుస్థిరతలను కాపాడే విషయంలోనూ మరిన్ని అడుగులువేయాలనుకున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో విడుదల చేసిన సంయుక్త ప్రకటన భారత్‌కు ఇబ్బంది కలిగించని రీతిలో ఉంటూ ప్రధానంగా అమెరికాకు ఆత్మసంతృప్తిని ఇస్తుంది. సామాన్యుల మరణాలను ఖండించడం, అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలనడం, ఆయా దేశాల సమగ్రతనీ, సార్వభౌమత్వాన్నీ గౌరవించాలనడం మంచిదే. ఉక్రెయిన్ యుద్ధం వల్ల కొన్ని మనస్పర్థలు పుట్టుకొచ్చినా, భారత్ అమెరికా బంధం ఇకపై మరింత బలపడేదే తప్ప పలుచనకాబోదని అమెరికా వాదన. నాలుగోవిడత టూ ప్లస్ టూ సమావేశంతో పాటు బైడెన్ మోదీ మనసు విప్పి మాట్లాడుకోవడం, ఉభయదేశాల బంధానికీ పునాదులు వేసిన నెహ్రూ ట్రూమన్ భేటీని ఈ సందర్భంగా బ్లింకెన్ తలుచుకోవడం గమనించినప్పుడు, భారత్ మనసు మరింత గెలుచుకోవాలన్న అమెరికా ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తుంది.

## బిట్రా దంపతుల సామాజిక సేవా దృక్పథం అభినందనీయం: వైఎస్ఆర్సిపి యువనేత కరణం వెంకటేష్ బాబు



చీరాల, ఏప్రియల్ 13, ప్రజాపాలన : మాజీ జెడ్పిటిసి బిట్రా సుజాత, బిట్రా శ్రీనివాసరావు దంపతుల, సామాజిక సేవా దృక్పథం అభినందనీయమని, వైయస్సార్ సీపీ యువ నేత కరణం వెంకటేష్ బాబు అన్నారు.చీరాల మండలం ఈపూరుపాలెంలో ఏర్పాటు చేసిన, శ్రీ సీతా రాముల వారి మందిరంలో, జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం తనయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్బాబు మాట్లాడుతూ, బిట్రా శ్రీనివాసరావు, సుజాత దంపతు లు ఎల్లవేళలా ప్రజల సంక్షేమం గురించి,ఆలోచించడం తనకు ఎంతో నచ్చిందన్నారు. బిట్రా దంపతులు మాట్లాడుతూ, రాజకీయాలు, వర్గా లు, పార్టీలకతీతంగా, ప్రజాసేవే పరమావధిగా, నియోజకవర్గ అభివృద్ధికి,అహర్నిశలు శ్రమించే, కరణం బలరామ కృష్ణమూర్తి వంటి ఎమ్మెల్యే చీరాల కు రావడం, చీరాల వాసుల అదృష్టమన్నారు. అంతేకాకుండా బలరాం తనయుడు, వైసిపి యువనేత కరణం వెంకటేష్ బాబు తండ్రి ఆశయాల సాధనకు, నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తున్న తీరు, నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ బిట్రా సుజాత,బిట్రా శ్రీనివాసరావు,బిట్రా నరసయ్య, షేక్ .మస్తాన్, మాచర్ల ఆంజనేయులు, మున సిపల్ కౌన్సిలర్స్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నగంజాంలో ఏప్రిల్ 14న, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ



చీరాల, ఏప్రియల్ 13, ప్రజాపాలన :చీరాల అంబేద్కర్ భవన్ నందు, చిన్నగంజాం గ్రామంలోని ఆనంద్ నగర్ లో, ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజు,చిన్నగంజాం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో,ఏర్పాటు చేసిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను,వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.అంబేద్కర్ విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో, ముఖ్య అతిధిగా దళిత హక్కుల పరి రక్షణసమితి నాయకులు నీలం నాగేంద్రరావు విచేయుచున్నారని,కావున ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు పెద్దసంఖ్యలో జయప్రదం చేయవల సినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో బలహీన వర్గాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శవనం శామ్యూల్, దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు బొమ్మతోటి రత్నాకర్, కనపర్తి బజ్జిబాబు బలహీన వర్గాల సమాఖ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గొట్టిపాటి కమలాకర్ రావు, గోసాల అశోక్, బీసీ నాయకులు వల్లెపు వేణు, మద్దులూరి వెంకటరావు, బచ్చు ప్రభాకర రావు, ప్రభాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరులో చేతివాటం ప్రదర్శిస్తున్న విఆర్వోలు

పెనుగంచిప్రోలు ఏప్రిల్ 13 ప్రజా పాలన ప్రతినిధి రై తులకు భూ యాజమాన్య హక్కు పత్రమైన పట్టా దా రు పాసు పుస్తకాలు ఆసరాగా చేసుకుని చాలా మం ది విఆర్వోలు దాన్ని ఇప్పించే క్రమంలో రైతుల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని రైతు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కొంతమంది వి ఆ ర్వోలు డబ్బులు మొత్తం ముట్టచెప్పిన తర్వాత కూ డా నెలలుగా కాలయాపన చేస్తూ చేస్తున్నారని రైతు లు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఒక్కొక్క పాసు పుస్తకం మంజూరు చేయడానికి కనీసం 30,000 నుం చి 50,000 వరకు కూడా డిమాండ్ చేస్తున్నారని కొం తమంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మా పొ లానికి సంబంధించిన పాస్ పుస్తకం మా పేరు మీద ఇ ప్పించడానికి ఇంత డబ్బు ఎందుకుఇవ్వాలని రైతు లు అల్లాడుతున్నారు అసలే పండిన పంటకు గిట్టు బాటు ధర లభించక చాలా మంది రైతులు ఆత్మహ త్యలకు పాల్పడుతున్నారు ఇటీవల కాలంలో అయి తే మిర్చి పంట వేసిన రైతులు లక్షల్లో నష్టపోయినట్లు వార్తలు వస్తున్నాయి అయినప్పటికీ ఇలాంటి దళారు లు రైతు పరిస్థితి ఆలోచించకుండా వారికి కావల సిం ది డబ్బే అన్న చందంగా రైతులను పీల్చిపిప్పి చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాబట్టి ఇలాం టి వారిపై కఠినమైన చర్యలు సంబంధిత అధికారులు తీసుకోవాలని రైతులను ఆదుకోవాలని వారు కోరు తున్నారు.

## గేమ్ ఛోటే బడే గ్రౌండ్ కా నహీ స్టామినా కా హెూతా హై ' అంటున్న బూస్ట్

తిరుపతి (ప్రజాపాలన ప్రతినిధి) : భారతదేశం యొక్క అతిపెద్ద ఆరోగ్యాహార పానీయాలలో ఒకటైన బూస్ట్ , క్రికెట్ ప్రపంచంలో మరుగున ఉన్న మాణిక్యాలను వెలికితీసి సంబరం చేసుకోవడానికి ఒక ప్రచారోద్యమాన్ని ప్రారంభించింది . ఈ ప్రచారోద్యమాన్ని కొనసాగిస్తున్న కొత్తవారైన యశస్వి జైస్వాల్ , రుతురాజ్ గాక్వాడ్ , అవేష్ ఖాన్ , ఉమ్రాన్ మాలిక్ , మరియు రవిశ్రీనివాసన్ సాయి కిశోర్ వంటి వారిని కలిగి ఉంది . ఈ ప్రకటన చిత్రం , తమ పట్టుదల , సంకల్పం మరియు అవిశ్రాంత పోరాట పటిమను ప్రపంచానికి చూపించిన “ గేమ్ బడే యా ఛోటే గ్రౌండ్ కా నహీ , గేమ్ స్టామినా కా హెూతా హై ' ( ఆట చిన్న లేదా పెద్ద మైదానానిది కాదు , ఆట బలానిది ) అనే ఈ ఆటగాళ్ళ యొక్క అత్యంత కఠోర పరిశ్రమను గ్రహిస్తోంది . బూస్ట్ యొక్క స్టామినా స్టార్స్ ప్రస్తుతం తాము ఉన్న చోటు నుండి బయటపడుతూ అధిగమించాల్సియున్న కష్టాలను ఈ ప్రచారోద్యమం కళ్ళకు కట్టినట్లు చూపుతుంది .

## రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఏప్రిల్ 13 ప్రజా పాలన ప్రతినిధి:ఎన్టీఆర్. జిల్లా నందిగామ లో మంగళవారం జరిగిన మాజీ శా సన సభ్యురాలు తంగిరాల సౌమ్య పుట్టినరోజు వేడు కలు చాలా కాలం తర్వాత తెలుగుదేశం పార్టీ శ్రేణుల లో నూతన ఉ త్సాహాన్ని నింపాయి. నియోజకవర్గం లోని వివిధ గ్రామాల ప్రజలు అభిమానులు శుభాకాం క్షలు తెలియజేయడానికి భారీగా తరలివచ్చారు.ఒక ప్రతిపక్ష నాయకురాలి పుట్టినరోజు వేడుకలకు వివిధ గ్రామాల నుండి ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తునఈ స్తాయిలో తరలి రావడానికి కారణం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద ప్రజల లో ఉన్న తీవ్ర మైన వ్యతి రేకతే కారణమేమోనని నియోజకవర్గ ప్రజలు చర్చిం చుకుంటున్నారు.ముఖ్యంగా గ్రామాలలో ప్రతిపక్ష నా యకురాలిగా ఎవరికి ఏ కష్టం వచ్చినా వారివారి ఇ ళ్లకు వెళ్లి పలకరించటం , కష్టకాలంలో మీకు నేను అండగా ఉంటాననే భరోసా కల్పించడం నేను అధికా రంలోకి వచ్చాక మీ కష్టాలన్నీ తీరుస్తాం అనే భరోసా కల్పించడం ప్రజలు ఈ స్థాయిలో ఆమెను ఆదరించ డానికి ఒక కారణంగా భావించవచ్చు. తంగిరాల సౌ మ్య మాట్లాడుతూ తన పుట్టిన రోజు వేడుకలకు శు భాకాంక్షలు తెలియజేయడానికి పెద్ద ఎత్తున తరలి వ చ్చిన అభిమానులకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తె లియజేశారుఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ప్రజలు ఎవరికి వారు నియోజకవర్గంలోని వివిధ గ్రా మాల నుండి స్వచ్ఛందంగా ముందస్తుగా ఎటువంటి ప్లానింగ్ లేకుండా ఎవరికి వారు స్వచ్ఛందంగా తన పుట్టిన పుట్టిన రోజు వేడుకలకు పెద్ద ఎత్తున తరలి వచ్చారని ఆమె ప్రజలలో ముఖ్యమంత్రి జగన్మోహ న్రెడ్డి ప్రభుత్వం మీద రోజు రోజుకి పెరుగుతున్న తీ వ్రమైన వ్యతిరేకత వల్లనే తన పుట్టిన రోజు వేడు కలకు ప్రజలు, అభిమానులు ఈ స్థాయిలో తరలి రా వడానికి కారణమని అభివర్ణించారురానున్నది తెలు గుదేశం పార్టీ ప్రభుత్వమేనని నియోజకవర్గంలో తెలు గుదేశం పార్టీ గెలవబోతోందని రానున్న ఎన్నికలలో నందిగామ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగుర వే స్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చూస్తుంటే ముచ్చటేస్తుంది: ఎమ్మెల్యే కరణం బలరాం



చీరాల, ఏప్రియల్ 13, ప్రజాపాలన : ముఖ్యమంత్రి జగన్ పరిపాలన లో, కార్పొరేట్ స్కూల్స్ కి మించి, అత్యంత సుందరంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారని,ప్రభుత్వ పాఠశాలలను చూస్తుంటే ముచ్చటేస్తుందని, చీరాల శాసనసభ్యులు కరణంబలరామకృష్ణమూర్తి అన్నారు. చీరాలమండలం ఈపురుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర)46 వ వార్షికోత్సవంలో శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు ఉండేలా, సంక్షేమం తో పాటు అభివృద్ధి పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దే అన్నారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు బిట్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ, పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి, అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం,ఆయన తనయుడు కరణం వెంకటేష్ ల కృషి చీరాల ప్రజలు ఎన్నటికీ మరవలేరన్నారు. పీఏసీఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు మాట్లాడుతూ, వ్యవసాయ అభివృద్ధికి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎమ్మెల్యే, ఆయన తనయుడు చూపుతున్న శ్రద్ధ ప్రశంసనీయమన్నారు. ఆర్ బి కే చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ, రైతుల సమస్యలను సత్వరం పరిష్కరించే రైతుబిడ్డ చీరాల ఎమ్మెల్యే కావడం,తండ్రిబాటలోనే ఆయన తనయుడు కరణం వెంకటేష్ రైతాంగ శ్రేయస్సు కు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు,చీరాల ఎంపీడీఓ సాంబశివరావు, ఏపీ యూఐఎఫ్డీసీ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు,హెచ్ ఎమ్ డి.రత్నావళి,స్కూల్ కమిటీ ఛైర్మన్ ఆకురాతి సుబ్రహ్మణ్యం,దామర్ల శ్రీకృష్ణ, పి ఎ సి ఎస్ ఛైర్మన్ బోయిన కేశవులు, మాజీ జెడ్పీటీసీ బిట్రా శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి.నాదెండ్ల కోటేశ్వరరావు ,ఆర్ బి కె ఛైర్మన్ రమణా రెడ్డి, బుర్ల మురళీ కృష్ణ,గుద్దంటి సుధాకర్,కుమార్ బాబు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ సహకారంతోనే, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నాం

**19 వ వార్డు వాలంటీర్లకు పురస్కారాల వెల్లువ**



చీరాల, ఏప్రియల్ 13, ప్రజాపాలన : వార్డ్ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల సంక్షేమవే ధ్యేయంగా, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నూరుశాతం అందేలా కృషి చేస్తున్న కౌన్సిలర్,మించాల సాంబశివ రావు అని, 19వ వార్డు వాలంటీర్లు అన్నారు. 19 వ వార్డు కు చెందిన వాలం టీర్ల కు పురస్కారాలు వెల్లువెత్తాయి. 19 వ వార్డుకు చెందిన కోడూరి చంద్రిక కు సేవా వజ్ర మరియు కడిమి లక్ష్మికు సేవారత్న పురస్కారాలను, బాపట్ల జిల్లా కలెక్టర్ కె. విజయ, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి,వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ యువనేత కరణం వెంకటేష్ బాబు లు అందజేశారు. ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్న వారు మాట్లాడుతూ, రాజకీయ రాజకీయాలకతీతంగా నిష్పక్షపాతంగా తమ వార్డు కౌన్సిలర్ కృషి చేస్తున్నారని, ఆయన అందిస్తున్న సహకారంతోనే, ప్రతి ఇంటికి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు నూరుశాతం అందించగలుగుతున్నామని,ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 19 వ వార్డు కౌన్సిలర్ మించాల సాంబశివరావు, మున్సిపల్ సిబ్బంది ,సచివాలయ సిబ్బంది,వార్డు వాలంటరీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు సేవామిత్ర - సేవారత్న- సేవవజ్ర పురస్కారాలనుఅందజేసిన ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



కంచికచర్ల ఏప్రిల్ 13 ప్రజాపాలన ప్రతినిధి: పరిటాల గ్రామ సచివాలయం నందు మండల పరిధిలోని గని అత్కూరు కొత్తపేట చెవిటికల్లు కునికిన పాడు మున్న లూరు మొగులూరు బత్తిన పాడు గ్రామాలలో ఉత్త మ సేవలందించిన గ్రామ వాలంటీర్లకు సేవామిత్ర - సే వారత్న- సేవవజ్ర పురస్కారాలను శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు మంగళవారం అం దజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సే వా భావంతో పనిచేస్తున్న వాలంటీర్ల ద్వారా దేశమం తా ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసేలా గొప్ప వ్యవస్థను ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్ర వేశపెట్టిందని , వాలంటీర్లు అంటే స్వచ్ఛంద సేవకు లని , వారు చేస్తున్నది ఉద్యోగం కంటే గొప్ప సేవ అని , అలాంటి గొప్ప వ్యవస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పా టయిందని , గ్రామ వార్డు సచివాలయాల్లో 1.30 లక్ష ల మంది పని చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి వా లంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వైయస్ జగన్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు , ప్రభు త్వం ప్రకటించిన సంక్షేమ కాలెండర్ ప్రకారం ఎవరికి ,ఎప్పుడు ఎంత లబ్ధి చేకూరుతుందో ప్రతి ఇంటికి వెళ్లి తలుపు తట్టి తెలియజేస్తు , లబ్ధిదారులతో దగ్గరుండి దరఖాస్తు చేయించి , వారికి 33 ప్రభుత్వ సంక్షేమ ప థకాల ఫలాలు అందేలా విప్లవాత్మక మార్పు తో సేవ లందిస్తున్న వాలంటీర్లకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపిడివో, ఎమ్మార్వో, మార్కె ట్ యార్డ్ చైర్మన్ గ్రామ సర్పంచ్ లు ఎంపీటీసీలు గ్రా మ కార్యదర్శులు మరియు వైయస్సార్ సిపి నాయ కులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాల 10వ వార్షికోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట.ఏప్రిల్ 13.(ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట పట్టణంలోని వాగ్దేవి కళాశాల 10వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. పెరల్స్ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ.. వార్షికోత్సవ వేడుకలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల్లో ఉన్న ఉత్సాహం చూస్తే ముచ్చటేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఇది చాలా అమూల్యమైన సమయం అన్నారు. చదివినా.. గోల చేసినా ఇదే సమయం అన్నారు. కాలేజీ రోజులు జీవితంలో మళ్ళీ రావు అన్నారు. ఎంత సేపు చదివాము అనేది ముఖ్యం కాదని... ఎంత కాన్సన్ట్రేషన్ తో చదివాం అన్నది ముఖ్యం అన్నారు. ప్రతి ఒక్కరికీ లక్ష్యం ఉండాలని ఆ లక్ష్యం గొప్పది ఉండాలని అన్నారు. చదవడం అంటే కేవలం టెక్స్ట్ బుక్స్ కి మాత్రమే పరిమితం అవ్వకుండా గూగుల్ ద్వారా ఎక్కువ సబ్జెక్ట్ నేర్చుకునే ప్రయత్నం చేయాలి అన్నారు.లి కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్ బాబు , డైరెక్టర్లు రాయల శ్రీనివాస రావు , మద్దుల కోటేశ్వర రావు , పా కృష్ణ రావు , కృష్ణ కిషోర్ , కపిలవాయి రాజేంద్ర ప్రసాద్ , కాట్ల కోటేశ్వర రావు , ఎంపీపీ మూరబోయిన శ్రీనివాస రావు , కేర్ కోటిరెడ్డి , భుమిరెడ్డి శ్రీనివాస రెడ్డి , ఇంజినీర్ కమలాకర్ రెడ్డి . మరియు టీచింగ్ %ఽ% నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## కరెంటు చార్జీలు తగ్గించాలి: ఆందోళన చేపట్టిన సిపిఐ పార్టీ నాయకులు







కారంపూడి... ఏప్రిల్13... ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు బుధవారం కరెంటు చార్జీలు తగ్గించాలని ఆందోళన కార్యక్రమం చేపట్టారు కారంపూడి సచివాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ డీజిల్ పెట్రోల్ కరెంట్ చార్జీలు నిత్యావసర సరుకులు ధరలు పెంచి ప్రజలకు భారంగా మారిందన్నారు కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ సంస్థలను బడా వ్యాపారవేత్తలకు పారిశ్రామికవేత్తలకు ఇవ్వటం వలన ధరలు విపరీతంగా పెరిగాయని వారు అన్నారు రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో కరెంటు చార్జీలు విపరీతంగా పెంచి రాష్ట్ర ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు చార్జీలు తగ్గించి రాష్ట్ర ప్రజలను కాపాడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య పట్టణ కార్యదర్శి సూరే హనుమంతరావు కొదమ గుండ్ల కార్యదర్శి మేకపోతుల చిన్న కోటిరెడ్డి ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరు శ్రీను సుభాని కోటిరెడ్డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై 1కె వాక్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి:డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్



నరసరావుపేట.ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) :లిప్రపంచ మేధావి,భారత రత్న,నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 131వ జయంతి సంధర్భంగా ఈనెల 14వ తేదీన అనగా గురువారం ఉదయం 8గంటలకు దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని పల్నాడు రోడ్ లో గల ఎస్.ఎస్%ఽ%ఎన్ కళాశాల వద్దనుండి అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ ఆశయ సాధనకై 1కె వాక్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ అన్నారు.నరసరావుపేటలోని పల్నాడు రోడ్ లో గల డీబీహెచ్ పీయస్ రాష్ట్ర కార్యలయంలో ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి గారు మరియు నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు మరియు వివిధ రాజకీయ పార్టీల నేతలు,దళిత బహుజనులు,ప్రజా,కుల,మహిళా సంఘాల ప్రతినిధులు,అంబేద్కర్ వాదులు,పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొననున్నారని అధిక సంఖ్యలో ప్రజలంతా హాజరై కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు.

# తెలుగుదేశంతోనే పేదల అభ్యున్నతి



నరసాపురం, ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : గత మూడు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా బుధవారం నరసాపురం మండలం పెదమైనవాని లంక, తూర్పుతాళ్ళు, పసలదీవి గ్రామాలలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, తెదేపా యువనేత, ఎన్నారై కొవ్వలి రామ్మోహన్ నాయుడుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు వైసిపి ప్రభుత్వ వైఫల్యాలతో కూడిన కరపత్రాలను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వ హయాంలో వంట నూనె ధర లీటర్ 80 రూపాయలు ఉండగా ప్రస్తుతం అది 200 రూపాయలకు చేరుకుందని వంట గ్యాస్ ధర సబ్సిడీ పోను 350 రూపాయలు కాగా ప్రస్తుతం అది వెయ్యి రూపాయలకు చేరుకుందని కరెంటు బిల్లులు, ఇంటి పన్నులు, పెట్రోలు, డీజిల్ విపరీతంగా పెంచి ధరల భారంతో సామాన్యుడి నడ్డి విరిచారని విమర్శించారు. అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం అమలు చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మద్యం ధరలను రెట్టింపు చేసి తమ సొంత బ్రాండ్ల పేరుతో నకిలీ మద్యాన్ని పంపిణీ చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారు దుయ్యబట్టారు. ఉచితంగా ఇవ్వవలసిన ఇసుకను, సిమెంటు, ఐరన్ ధరలను పెంచి సామాన్యులకు అందుబాటులో లేకుండా చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండాచేసి వారి కుటుంబాలను వీధిపాలు చేశారని వారు తీవ్రంగా విమర్శించారు. పేద ప్రజలు సంతోషంగా బ్రతకాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాతాడి ఉమా, సంధి నరసింహారావు, నక్కా ఆనంద్, అందే రామకృష్ణ, గుత్తుల రాధాకృష్ణ, కొట్టు పండు, నడిపూడి కృష్ణ, పోతురాజు సత్యనారాయణ, నాగేశ్వరరావు, తిరుమాని ముత్యాలరాజు, తిరుమాని సుబ్రహ్మణ్యం, శంకరపు వెంకటేశ్వర్లు, డి సత్యనారాయణ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యర్రంశెట్టివారిపాలెంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



నరసాపురం, ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం యర్రంశెట్టివారి పాలెంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం శ్రీగౌతమి నేత్రాలయం రాజమండ్రి వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ పాల్గొన్నారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో సుమారు వంద మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు మందులు, కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. సుమారు పది మంది రోగులకు ఉచితంగా కంటి ఆపరేషన్లను చేయనున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకటనరసింహారావు (బాబులు), వైద్యులు ఏఆర్ కంప్యూటర్స్ మణికంఠ, ఉయ్యూరు చిరంజీవి, కనకం రవి, వేంద్ర జయకృష్ణ, పి. హెచ్.సి సిబ్బంది మరియు పంచాయతీ నెంబర్లు పాల్గొన్నారు.

## పాస్టర్స్ అసోసియేషన్ జగ్గంపేట మండల్ ఆధ్వర్యంలో ఎస్వి ప్రసాద్ ఘన సన్మానం



ప్రజాపాలన విలేఖరి ఏప్రిల్ 13 జగ్గంపేట మండలం కాట్రావులపల్లి మనోహరం మెమోరియల్ చర్చ్ లో పాస్టర్స్ అసోసియేషన్ ఆఫ్ జగ్గంపేట మండల్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం బీసీ సెల్ కార్యదర్శి గా నియమితులైన ఎస్ వి ప్రసాద్ గారిని ఘనంగా పాస్టర్స్ అందరూ కలిసి సన్మానించారు. సందర్భంగా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు క్రిస్టోఫర్ మాట్లాడుతూ ఎస్ వి ప్రసాద్ గారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా నియమితులై నందుకు ఈ సన్మానం నిర్వహించామని భవిష్యత్తులో ఆ ప్రభువు దయతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని కి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బి శామ్యూల్ క్రిస్టోఫర్, జగ్గంపేట మండల కో ఆప్షన్ సభ్యులు జాన్ వెస్లీ, దైవ సేవకులు సుదర్శన్, సువార్త పాల్, శాంతి ప్రసాద్, ఎలీషా రాజు, రాజారత్నం, విజయ్ రాజు, జాన్ డానియల్, మరియు సీనియర్ దైవ జనులు దైవ సేవకులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు సేవా పురస్కారాలు అందజేసిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 13 :కరోనా కష్టకాలంలో దేశమంతా ప్రశంసించేలా వాలంటరీ వ్యవస్థ పనితీరు : శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ తోట్లవల్లూరు మండలం గరికపర్రు గ్రామం కళ్యాణ మండపము నందు ఉత్తమ సేవలందించిన గ్రామ వాలంటీర్లకు సేవామిత్ర - సేవారత్న- సేవవజ్ర పురస్కారాలను శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా భావంతో పనిచేస్తున్న వాలంటీర్ల ద్వారా దేశమంతా ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసేలా గొప్ప వ్యవస్థను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని , వాలంటీర్లు అంటే స్వచ్ఛంద సేవకులని , వారు చేస్తున్నది ఉద్యోగం కంటే గొప్ప సేవ అని , అలాంటి గొప్ప వ్యవస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు, గ్రామ కార్యదర్శులు మరియు వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు ..

# తొర్రేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రాజమండ్రి రూరల్ : ప్రజాపాలన ప్రతినిధి : బుధవారం స్థానిక తొర్రేడు గ్రామంలోని ఆర్బికె లో పిపిసి కేంద్రాన్ని డిసిసిబి ఛైర్మన్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో జేసీ శ్రీధర్ ముఖాముఖీ గా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అన్నారు. రైతులు పండించే ధాన్యం కనీస మద్దతు ధరకి కొనుగోలు చేసి భరోసా కల్పిస్తున్నామన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా వారి ఆధార్ నెంబర్ బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేస్తూ ఈ కె వైసీ చేయించు కోవలసినదిగా తెలిపారు. గ్రేడ్ ఏ రకాన్ని 75 కేజీలు రూ.1470 కి, సాధారణ రకం రూ.1455 కి కొనుగోలు చెయ్యడం జరుగుతోందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు భరోసా కల్పించేలా అధికారుల ఫోన్ నెంబర్ లు ప్రదర్శించడం జరిగిందని శ్రీధర్ తెలిపారు. ఆర్బికె ల్లోనే రైతుల సమక్షంలో తేమశాతం, తూకం వేస్తున్నామన్నారు. తొర్రెడు గ్రామంలో రైతులు పండిస్తున్న ధాన్యం రకాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణలో తేమ శాతం గుర్తించే ప్రక్రియ ను పరిశీలించారు. ఈ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వామని డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు తెలిపారు. గ్రామ స్థాయిలోనే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. అర్బికేలు ఏర్పాటు చెయ్యడమే కాకుండా కల్లెంలోనే పంటను కొనుగోలు చేస్తున్నామన్నారు. జిల్లాలో 96 ప్రోక్యూర్ మెంట్ సప్లై ఏజెన్సీ ఆధ్వర్యంలో 337 ఆర్ బి కె లు ద్వారా రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించు కున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తదుపరి వారి నేరుగా వారి ఖాతాలోకి నగదు జమ చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం లో డి ఎమ్ (పౌర సరఫరాల) కె. తులసి, డీ.ఎస్.వో. ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంధకార ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన జగన్ రెడ్డి



గుంటూరు ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): ఒక్కసారి అవకాశమని ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అంధకార ఆంధ్ర ప్రదేశ్ గా మార్చారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వినుకొండ పట్టణంలోని 12వ వార్డు రైల్ పేట అంబేద్కర్ కాలనీ లో జీ.వీ ఆంజనేయులు వినూత్న రీతిలో నిరసన తెలుపుతూ తోపుడు బండిపై లాంతరు, విసనకర్రలు, క్యాండిల్స్, కిరోసిన్ దీపాలతో ప్రజల వద్దకు వెళ్లి కరెంటు కోతల కష్టాలను అడిగి తెలుసుకున్నారులిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు నిత్యావసరాల ధరలు పెరిగి పేద మధ్యతరగతి కుటుంబాల జీవనం కష్టతరంగా మారితే జగన్ రెడ్డి ప్రభుత్వం ఇంటి పన్ను చెత్త పన్ను అంటూ పన్నుల బాదుడుతో ప్రజలపై మరింత భారాన్ని మోపే అన్నారు. పాలనా విధానం పై అవగాహన లేక రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చి 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని ఆరోపించారు. సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే స్లాబ్ల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను పూర్తిగా దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. నమ్మి ఫ్యాన్ కు ఓటేస్తే ఇళ్లలో ఫ్యాను ముట్టుకుంటేనే షాక్ కొట్టేలా ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచిందని దుయ్యబట్టారు. వైసీపీకి ఓటు వేయడమే ప్రజలు చేసిన తప్పా అని ప్రశ్నించారులి. నిత్యావసర సరకుల నుంచి విద్యుత్ చార్జీల వరకు అన్నింటినీ పెంచుకుంటూ పోవడమే పరిపాలనా అని ఎద్దేవా చేశారు. అప్పులతో ఇప్పటికే రాష్ట్రాన్ని ముంచేశారని, పన్నులు, చార్జీలు ధరలతో ప్రజలకు బతుకులేకుండా చేసే వరకు ముఖ్యమంత్రి నిద్రపోయేలా లేరని విమర్శించారు. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎక్కడా కరెంటు కోతలు లేవని, 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ సరఫరా జరిగిందన్నారు. జగన్ అధికారంలో వచ్చీ రాగానే కూల్చివేతలతో పాలన ప్రారంభించారన్నారు. ఇప్పుడు విద్యుత్ వ్యవస్థనూ కుప్పకూల్చారని ఆరోపించారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉదయం 6 గంటలనుండే ఇంటింటికీ చెత్త సేకరణ.. :కమిషనర్ దినేష్ కుమార్



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి:బుధవారం ఉదయం స్థానిక కమీషనర్ నగరపాలక సంస్థ వెహికల్ యార్డ్ లో శానిటేషన్ పై సమీక్షించి అనంతరం 9, 10, 11, 12, 13 వార్డుల్లో విస్తృతం గా పర్యటించారు. ఈ సందర్భంగా కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ, రాజమహేంద్రవరం న్ని అత్యంత పారిశుధ్య నిర్వహణ నగరంగా తీర్చిదిద్దడంలో నగర పౌరులు అందరూసహకరించాలన్నారు. ఆరుబయట ఎక్కడా చెత్తను వేయద్దని కోరారు. నిర్దేశించిన ప్రాంతాల్లో, ఇవ్వబడిన డస్ట్ బిన్ లలో తప్ప బయటగానీ, డ్రైనేజీ లలో కానీ చెత్త వేస్తే..తగు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది రేపటి నుండి ఉదయం 5.30 కల్లా విధులకు హాజరవ్వాలని ఆదేశించారు. అలాగే, ఇకపై వారి హాజరు కూడా రోజుకి నాలుగు సార్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. క్షేత్ర స్థాయి జరిగే సానిటేషన్ సిబ్బంది విధులకు ఆటంకం లేకుండా వార్డ్ సెక్రెటరీ వెళ్లి ఫొటో ఆధారిత హాజరు నమోదు చేస్తారన్నారు. సిబ్బంది అందరూ విధిగా యూనిఫామ్ ధరించి విధులకు హాజరవ్వాలన్నారు. వర్కర్లు అడిగిన పనిముట్లు వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. తదుపరి, క్వారీపేట లో ఉన్న వెహికిల్ యార్డ్ ను సందర్శించారు. నగరపాలక సంస్థ కు సంబంధించిన వాహనాలు ఎన్ని రిపేర్ లో ఉన్నాయి, ఎన్ని కండిషన్ లో ఉన్నాయి తదితర వివరాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సందర్శించారు. కంపోస్టు తయారీ...ఎన్ని టన్నుల చెత్త సేకరణ జరుగుతోంది, తయారవుతున్న కంపోస్టు ఎన్ని టన్నులవుతోంది అన్న వివరాలన్నీ తెలుసు కుని, సంబంధించిన వివరాలు విధిగా లాగ్ బుక్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వీటిపై ప్రతీ రోజూ సమీక్ష నిర్వహిస్తామన్నారు. కమీషనర్ వెంట ఎమ్ హెచ్ ఓ వినూత్న,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డుల కార్యక్రమం లో ఎమ్మెల్యే బొల్లా బ్రాహ్మనాయుడు



వినుకొండ ఏప్రిల్ 13(ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ రూరల్ మండలంలోని విఠంరాజుపల్లి గ్రామ సచివాలయం నందు ఏర్పాటు చేసిన వాలంటీర్లకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ముందుగా దివంగత నేత వై.యస్.రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్ని ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్లు వారధులుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కరోనా సమయంలో వాలంటీర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా సేవలందించారని కొనియాడారు. వినుకొండ రూరల్ మండలంలోని విఠ%శీ%రాజుపల్లి-1, విఠ%శీ%రాజుపల్లి-2 గ్రామ సచివాలయలకు సంబంధించిన వాలంటీర్లకు ఈ రోజు ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేసి మరియు సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులు ప్రదానం చేశారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ కార్యరూపంలో చూపిస్తున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్లు చేస్తున్న కృషి మరువరానిదని తెలిపారు. అనంతరం వాలంటీర్లను ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం వినుకొండ రూరల్ మండలంలోని చీకటీగలపాలెం, అందుగుల కొత్తపాలెం సచివాలయలను సందర్శించి ఆ సచివాలయలకు సంబంధించి పురస్కారాలకు అర్హులైన గ్రామ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారు వారితో పాటు మండల తహసీల్దార్ , మండల %వీణా% , మండల %వీరా% పగడాల జయశ్రీ వెంకటరామిరెడ్డి , మండల %గ్రూజ% విజయలక్ష్మి రాజా, ఆయా గ్రామాల సర్పంచ్ లు, %వీూజ%లు మరియు మండల, గ్రామ స్థాయి నాయకులు, పాల్గొన్నారు.

## పూర్తి స్థాయి సభ్యులు లేకుండానే రహదారి భద్రతా సమావేశం



గుంటూరు.ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) :విజయనగరం జిల్లా లో యమ్. పి ఛైర్మన్ గా నిర్వహించే జిల్లా రహదారి భద్రతా సమావేశం పూర్తి స్థాయి సభ్యులు లేకుండానే నిర్వహించారు. డెప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ కన్వీనర్ గా ఉంటూ జిల్లా రహదారి భద్రతా కమిటీ లో ఉన్న సభ్యులు అందరికీ సమాచారం అందజేసి ముఖ్యంగా శాసనసభ సభ్యులు వారి వారి అనుకూల సమయంలో వారం రోజులు ముందుగానే సమావేశంలో చర్చించ వలసిన అంశాలపై అజెండా రూపొందించి సభ్యులు అందరికి అందజేయవలసి ఉంది అదేవిధంగా గత సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన అంశంపై తీసుకోబడిన చర్యలు గురించి కూడా ఖచ్చితంగా ఎజెండా లో పొందుపరచాలి, దీనికి విరుద్ధంగా రవాణా శాఖ కమిషనర్ పార్లమెంటు సభ్యుని తప్పుద్రోవ పట్టించారు అని స్పష్టం అవుతోంది. కనీసం జిల్లా లో ఒక్క యమ్ యల్ ఏ గాని యన్. జి. ఓ సభ్యులకి సమాచారం లేకుండా చేసారు. ఉద్దేశ్యపూర్వకంగా నే యన్. జి. ఓ సభ్యుల ని సమావేశం కి పిలవకుండా కంటి తుడుపు సమావేశం గా జరిపారు.

## వార్డ్ సచివాలయ మరియు వాలెంటెర్స్ కి రంజాన్ తోపా అందజేత




ఉయ్యూరు ,ప్రజాపాలన ప్రతినిధి : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉయ్యూరు నగర పంచాయతీ ఎనిమిది పదకొండు వార్డ్ సచివాలయ మరియు వాలెంటెర్స్ కి రంజాన్ తోపా అందచేసిన ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ అన్వర్ భేగ్.స్థానిక సచివాలయం నందు కౌన్సిలర్ అన్వర్ భేగ్ ఆద్వర్యంలో పవిత్ర రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన తోపా ప్రాదానోత్సవంలో ముఖ్య అతిధిగా నగర పంచాయతీ కమిషనర్ చక్కా సత్యనారాయణ హాజరయ్యారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లౌకిక తత్వముతో ఉయ్యూరు ప్రజలు అందర్ను కలిసి మెలిసి వుంటారు మానవ సేవే మాధవ సేవ అన్నట్లుగా భేగ్ సిబ్బందిని గౌరవించి బహుమతిలు ఇవ్వడం సంతోషం అన్నారు .కార్యక్రమంలో వైస్ చైర్మెన్ సోలే సురేష్ బాబు కోఆప్షన్ సభ్యులు ఖలీల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ అబ్బు కలాం వైఎస్ఆర్ పార్టీ నాయకులు పినమాల నాగ కుమార్ కొక్కిలిగడ్డ ప్రదీప్ నీలా రామారావు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

## గూడూరు మండల సర్పంచ్ ల అధ్యక్షుడు బండి రమేష్ అంతిమ యాత్ర లో పాల్గొన్న మంత్రి జోగి రమేష్



పెడన ప్రజాపాలన ,ప్రతినిధి : ఆప్తుని కోసం రాష్ట్ర మంత్రి జోగి రమేష్ ఒకమెట్టు దిగారు. నా అనుకున్న వైసీపీ కుటుంబ సభ్యుని కోసం మంత్రి హోదా సైతం పక్కన పెట్టారు. మంత్రిని అన్న విషయం పక్కన పెట్టి మానవత్వంతో అందరి చూపు తనవైపు తిప్పుకున్నారు .మంత్రి అయినా రెండవ రోజే కోకనారాయణపాలెం సర్పంచ్ బండి రమేష్ అంతిమ యాత్ర లో పాల్గొని ప్రజల మనసును గెలుచుకున్నారు. గుండె పోటు తో హఠాన్మరణం పాలైన గూడూరు మండల సర్పంచ్ ల అధ్యక్షుడు బండి రమేష్ అంతిమ యాత్ర లో మాజీ మంత్రి పేర్ని నానితో పాల్గొన్న రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ బండి రమేష్ అంతిమ యాత్ర లో పాల్గొన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని, మంత్రి జోగి రమేష్ పాల్గొన్న అంతిమ యాత్ర ఫోటోలు వైసీపీ కుటుంబ సభ్యుని అంతిమ యాత్ర లో ప్రత్యేకను చాటుకున్నాయి .

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్13:బాపులపాడు మండలం వీరవల్లి నారాయణపురం పంచాయతీ పాలకవర్గ సభ్యులు మావులూరి బాబురావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యం ఖర్చులు కోసం ఎమ్మెల్యే డాక్టర్. వల్లభనేని వంశీ మోహన్ సంప్రదించగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం ఆర్ ఎఫ్ దరఖాస్తు చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి 70 వేల రూపాయలు మంజూరు చేశారు. 70వేల రూపాయల చెక్కుని వీరవల్లి గ్రామ వైకాపా నాయకులు మావులూరి బాబురావు అందజేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు పేదప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్ జిల్లా కార్యదర్శి కోడేబోయన బాబీ అత్మూరి బాలాజీ పిఏసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి థెరిస్సా ఎంపిటిసి దూసరి నిర్మల మోర్ల అంజనేయలు, దూసరి జోజీ గండి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## బీరు ప్రేమికులను ఆకట్టుకుంటున్న బిరా 91 యొక్క బూమ్ వేరియంట్




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : దేశీయంగా అభివృద్ధి కావడంతో పాటుగా బీరు ప్రేమికుల మనసులను గెలుచుకున్న బిరా 91 తమ బీర్ బ్రాండ్ బూమ్ వేరియంట్తో పట్టణ , గ్రామీణ ప్రాంత వాసుల అభిమానాన్ని సొంతం చేసుకుంది. సీక్వోయా క్యాపిటల్ ఇండియా, బెల్జియంకు చెందిన సోఫినా, జపాన్కు చెందిన కిరిణ్ హోల్డింగ్ల భాగస్వామ్య సంస్థగా భారతదేశంలో ఏడేళ్ల క్రితం కార్యకలాపాలు ప్రారంభించింది బిరా 91. భారతదేశంలో క్రాఫ్ట్ బీర్ అనుభవాలను మెరుగుపరచడంలో అగ్రగామిగా వెలుగొందుతున్న సంస్థ వినూత్నమైన, అనుభవపూర్వక రుచులను మార్కెట్లో అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే మొట్టమొదటిసారిగా మాస్ మార్కెట్ ఉప బ్రాండ్ బూము రెండేళ్ల క్రితం విడుదల చేసింది . నూతన ప్రపంచానికి ఆహ్లాదకరమైన బీర్స్ అందించాలనే లక్ష్యంతో విడుదలైన బూమ్తో బిరా 91 అటు ప్రీమియం, ఇటు మాస్ మార్కెట్లను తమ వృద్ధి చెందుతున్న బీర్ పోర్ట్ఫోలియోతో సంచలనాలు సృష్టించింది. బూమ్ బ్రాండ్ ఆవిష్కరణ వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఏమిటంటే, టియర్ 2 , ఆపైన నగరాలకు విస్తరించడం. బిరా 91 యొక్క బూమ్ వేరియంట్ ఇప్పటికే 1 కోటి కేసుల మార్కును అధిగమించింది. తద్వారా భారతదేశంలో అత్యధిక బీర్ల విక్రేతగా నిలిచింది. ఈ బ్రాండ్ ఇప్పుడు దాదాపుగా 2.5 % మార్కెట్ను పొందింది. అంతేకాదు , అత్యంత ప్రతిష్టాత్మకమైన సిల్వర్ హానర్ను ప్రతిష్టాత్మక యూరోపియన్ బీర్ ఛాలెంజ్ వద్ద పొందింది. బూమ్ ఇప్పుడు భారతదేశంలో 20 రాష్ట్రాలలో లభిస్తుండటంతో పాటుగా బిరా 91 యొక్క నూతన రుచుల ఆస్వాదనకు గేట్వేగా నిలుస్తుంది. ఈ బ్రాండ్ ఇప్పుడు బోట్ సంస్థతో భాగస్వామ్యం చేసుకుని ఉత్సాహపూరితమైన బూమ్ ఆడియో కలెక్షన్ కూడా విడుదల చేసింది. గెట్ సెట్ బూమ్ శీర్షికన విడుదల చేసిన ఈ వీడియోను https : / /youtu.be/ vgatVovdlik వద్ద చూడవచ్చు.

## రైల్వే స్టేషన్ లో కూలింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



మచిలీపట్నం,ప్రజాపాలన ప్రజాపాలన : ఆర్థిక న్యాయానికి పునాదులేసిన జకాత్ అనే పవిత్ర కార్యం ద్వారా నిరుపేదలను ఆదుకోవడంలో కలిగే ఆనందం మరే కార్యం ద్వారా లభించదని, ఖురాన్ బోధకులు సైది ముర్షిది షా హుజూర్ ఆల్ హజ్ ముఫ్తి అబ్దుల్ హలీం సాహెబ్ ఎన్నో అమూల్య వచనాలు అత్యంత అనుసరణీయమని, రాష్ట్రవ్యాప్తంగా వారిచే నిర్వహించబడే వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో అమూల్యమైనవని మాజీ మంత్రి , మచిలీపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య ( నాని ) పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం ఆయన మచిలీపట్నం రైల్వే స్టేషన్ టికెట్ కౌంటర్ సమీపంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన కూలింగ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్ని నాని మాట్లాడుతూ, వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు సురక్షితమైన చల్లని నీటిని అందించే ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ముస్లీమ్ సాంప్రదాయాలు , మెరుగైన జీవన విధానాలు, పవిత్ర ఖురాన్ లోని వచనాలు ఆధ్యాత్మిక బోధనలు మన జీవన విధానానికి ఎలా అన్వయించుకోవచ్చో చక్కగా విశదీకరించడమేకాక పలువురిచేత ఆచరింపచేసే హుజూర్ ఆల్ హజ్ ముఫ్తి అబ్దుల్ హలీం తన లాంటివారికి సైతం ఎంతో ప్రేరణ కలిగిస్తున్నాయన్నారు. ఆయన చూపిన దైవభక్తి మార్గంలో ఉత్తేజితులైన పహిల్వాన్ ఖాన్ కుటుంబసభ్యులు హుజూర్ ఆల్ హజ్ ముఫ్తి అబ్దుల్ హలీం పేరిట ఈ వసతి ప్రయాణికులకు కల్పించడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి యాహ్యా రజా సాహెబ్ ( ముంబై ), హఫీజ్ షాబుద్దీన్ సాబ్ ( బీహార్ ) , మొవలానా హొస్ మొహిద్దీన్ సాహెబ్ ( కాకినాడ ) , మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ షేక్ ముస్తఫా ( అచ్చాబా ), మాజీ మునిసిపల్ ఛైర్మెన్, పట్టణ వైస్సార్ సి పి అధ్యక్షులు షేక్ సలార్ దాదా, 12 వ డివిజన్ పార్టీ ఇంచార్జ్ బందెల థామస్ నోబుల్, 19 వ డివిజన్ పార్టీ ఇంచార్జ్ బూరుగ రామారావు, షేక్ సాహెబ్, కృష్ణాజిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గూడవల్లి నాగరాజు, మచిలీపట్నం రైల్వే స్టేషన్ మేనేజర్ యువ నాగేశ్వరావు, కమర్షియల్ సూపర్వైజర్ అమీర్, సెక్షన్ ఎలెక్ట్రిక్ ఇంజినీర్ సప్త గిరీష్, మహమ్మద్ భాషా, పల్లె శేఖర్, గాజుల భగవాన్, శేషయ్య పలువురు కార్పొరేటర్లు, ముస్లీమ్ మత పెద్దలు స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ విప్ ముదునూరికి ఘనస్వాగతం



నరసాపురం, ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి). : తనపై ఆప్యాయతను చూపిస్తున్న పార్టీ శ్రేణులందరికి కృతజ్ఞతలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ గా నియమితులై తొలిసారిగా నరసాపురం నియోజకవర్గానికి విచ్చేసిన శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజుకు మొగల్తూరు, నరసాపురం మండలం, నరసాపురం పట్టణంలో భారీ బైక్ ర్యాలీతో నరసాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. తొలుత నాగిడిపాలెం వంతెన వద్ద నుండి పాతపాడు, కాళీపట్నం, కొత్తూట, ముత్యాలపల్లి, మొగల్తూరు, సీతారామపురం మీదుగా రుస్తుంబాధ, నరసాపురం పట్టణం మీదుగా ప్రసాదరాజు నివాసం వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పలు చోట్ల ముదునూరి ప్రసాదరాజుకు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సీనియర్ నేతలు పీడీరాజు, కొల్లాబత్తుల రవి కుమార్, బర్రి లీలా శంకర్, బొక్కా రాధాకృష్ణ, పెండ్ర వీరన్న, తిరుమాని బాబ్జి, బర్రి శ్రీవెంకట రమణ, ఉంగరాల రమేష్, అందే భుజంగరావు, కర్రి ఏసుబాబు, దొంగ మురళీకృష్ణ భూసారపు జయప్రకాష్, కామన నాగిని బాల సత్యనారాయణ, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, సర్పంచులు,ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల16 న రెగులర్ మెడికల్ ప్రాక్టీషన్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం



గోకవరం ప్రజా పాలన విలేఖరి ఏప్రిల్ 13 : గోకవరం ఏప్రియల్ 14 :ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెగ్యులర్ మెడికల్ ప్రాక్టీషనర్ (అర్ ఎం పి) అసోసియేషన్ ఏర్పాటయి 4 వ సంవత్సరం లో అడుగుపెడుతున్న సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజక వర్గం రాజానగరం మండలం ఫరిజెల్ల పేటలో నిర్వహించ నున్నట్లు గోకవరం ఏజెన్సీ మండలాల ఆర్ఎంపీ డాక్టర్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ నిడమర్తి చిన్న బాబు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేదలను లక్ష్యంగా చేసుకుని అనేక రకాల వైద్య సేవలు వైద్య సలహాలు అందిస్తూ వారి ఆరోగ్యా లను కాపాడడంలో ఎనలేని కృషి చేస్తున్న రెగ్యులర్ మెడికల్ ప్రాక్టీషనర్ ను ప్రభుత్వం అన్ని విధాలుగా గుర్తించి ఆదు కోవాలని, వైద్యరంగం అనేది సేవా దృక్పథంతో ఉండాలని అసోసియేషన్ లక్ష్యమని ఆయన అన్నారు, అసోసియేషన్ కు వ్యవస్థాపక అధ్యక్షులుగా డాక్టర్ నిడమర్తి సత్తిరాజు కొనసాగు తున్నారని, నెల 16 వ తారీఖున రాజనగరం (మం),పరిజల పేట గ్రామంలో ఎన్ ఎస్ ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యాలయం లో నిర్వహించడం జరుగుతుందని, అసోసియేషన్ కార్య క్రమానికి విచ్చేయుచున్న అతిరథ మహారధులు మరియు సభ్యులకు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామ చంద్రరావు స్వాగతం పలుకుతారు అని పరిజల్ పేట గ్రామ సర్పంచ్ ఉండమట్ల రాజు జ్యోతి ప్రజ్వలన చేస్తారని అన్నారు.కార్యక్రమ నిర్వాహకులు రాజనగరం(మం) %=వీు% అధ్యక్షులు కార్యదర్శి డాక్టర్ ఆర్ మోషే కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తారని ఎన్ అన్నవరం(పండు) రాజనగరం (మం) %=వీు% కార్యదర్శి గౌరవ ఆహ్వానితులపి ఎస్ ఎన్ మూర్తి మరియు కానవరం వీర్రాజు,ప్రత్యేక ఆహ్వానితులుగా జి ఎస్ ఎల్ మరియు స్వాతంత్ర హాస్పటల్ అధినేత గన్ని భాస్కరరావు ఎమ్ఎస్ జనరల్ సర్జన్,,డాక్టర్ యాళ్ళ.ప్రదీప్ సుకుమార్ ఎమ్ డి, డి హెచ్ ఐ వి ఎమ్( టి బి %ఁ% హెచ్ ఐ వి )వాసవీ శ్రీ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ మహేంద్ర వరం,డాక్టర్ చవ్వాకుల శేషగిరి రావు ఎమ్ ఎస్ జనరల్ సర్జన్ అండ్ లాప్రోస్కోపీ సర్జన్, ( అరుణ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్స్,కాకినాడ),డాక్టర్ హిమబిందు ఎమ్ డి గైనకాలజిస్ట్(అరుణ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్స్, కాకినాడ),డాక్టర్ జి పి స్వామి ఎమ్ డి అనస్థీషియా (సన్ రైస్ హాస్పిటల్స్,కాకినాడ), అతిరథ మహారధులు అందరూ ఈ సమావేశానికి హాజరు అవుతారని తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న ఆర్.ఎం.పి అసోసియేషన్ సభ్యులు అందరూ కూడా ఈ కార్యక్రమానికి హాజరై ఈ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని గోకవరం ఏజెన్సీ మండలాల ఆర్.ఎం.పి అసోసియేషన్ కన్వీనర్ చిన్నబాబు కోరారు.

## సెంట్రల్ బ్యాంక్ లో చోరీకి పాల్పడ్డ ఇద్దరు బాలు రలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



కంచికచర్ల ఏప్రిల్ 13 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని రూరల్ సర్కిల్ కార్యాలయం నందు సి ఐ ఐ వి నాగేంద్ర కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరుల పాడు మండలం అల్లూరు గ్రామంలో మెయిన్ రోడ్ లో గల సెంట్రల్ బ్యాంక్ నందు 24 2 2022 తేదీన అ ర్ధరాత్రి 12 45 నిమిషాలకు గుర్తుతెలియని వ్యక్తులు కిటికీ గ్రిల్స్ తొలగించి బ్యాంకులోకి ప్రవేశించి ఒక ట్యా బ్ ఒక క్యాష్ కౌంటింగ్ మిషన్ చోరీ జరిగినట్లు బ్యాం కు మేనేజర్ తెలుపగా వీరులపాడు ఎస్ ఐ సోమేశ్వర రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జ రిగిందని అన్నారు. దర్యాప్తులో భాగంగా కంచికచర్ల గొట్టు ముక్కల క్రాస్ రోడ్డులో అనుమానాస్పదంగా తి రుగుతున్న ఇద్దరు బాలురులను ఈరోజు అదుపులో కి తీసుకోవడం జరిగిందని,అదుపులోకి తీసుకున్న బాలురుల వద్ద ఒక ట్యాబ్, క్యాష్ కౌంటింగ్ మిషన్, ఏపీ 07 సీఎన్ 0772 మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వీరిద్దరూ నెల్లూ రు జిల్లా ఆత్మకూరు గ్రామానికి చెందిన వారని తెలి పారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయి గోపి పరారీలో ఉన్నట్లు తెలియజేశారు. ఉండవల్లి గ్రామానికి చెందిన గోపి అల్లూరు గ్రామం లోని తన మేనమామ ఇంటికి చుట్టం చూపుగా వచ్చి,మేనమామ ఇంటి పక్కన గల బ్యాంకు వద్ద వారం రోజులు రెక్కీ నిర్వహించి, అదు పులోకి తీసుకోబడిన ఇద్దరినీ అల్లూరు వచ్చేట ప్పు డు ఉండవల్లి సెంటర్ లో ఒక బైక్ ఉంటుందని ఆ బైకు దొంగిలించుకుని రమ్మని తెలపగా %ూూ07 జచీ% 0772 అనే నెంబర్ గల బైక్ దొంగిలించి అల్లూరు గ్రా మానికి చేరుకొని గోపి కి ఇన్స్టాగ్రామ్ వీడియో కాల్ చెయ్యగా వీరిరువురి చేత దొంగతనం చేయించినట్లు సిఐ నాగేంద్ర కుమార్ వివరించారు. ఈ కేసు లో ఎం తో చాకచక్యంగా వ్యవహరించి ప్రతిభ కనబరిచిన వీ రులపాడు ఎస్ ఐ సోమేశ్వర రావు కానిస్టేబుల్ లు జాలయ్య ప్రభాకర్ శ్యామ్ లను సీఐ అభినందించారు.

## ప్రజలపై మోపిన కరెంటు భారాలను పన్నుల భారాలను వెంటనే తగ్గించాలి



వినుకొండ ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను కట్టడి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి మారుతి వరప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈనెల 11, 12 తేదీల్లో వినుకొండ పట్టణం నియోజకవర్గంలో ధరల పెరుగుదలకు నిరసనగా విస్తృత ప్రచారం గావించి బుధవారం నాడు 5 మండలాల్లోని గ్రామ, వార్డు సచివాలయాల లో ఆయా వార్డు సిపిఐ శాఖ కార్యదర్శులు కార్యకర్తల ద్వారా సమస్యలపై ధర్నాలు నిర్వహించి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. దాదాపు రెండు సంవత్సరాల కాలం వరకు కరోనాతో ప్రజలు అల్లాడి అనేక కష్టనష్టాలకోర్చి కాలం వెళ్లదీస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా ప్రతిరోజు పెంచుకుంటూ పోతున్నారని, మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టు గా రాష్ట్ర ప్రభుత్వం కరెంటు చార్జీలను విపరీతంగా పెంచిందని, ఇప్పటికే ఇంటి పన్ను, ఆస్తి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను లను పెంచడం జరిగిందని, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్య మానవుడు జీవితం దుర్భరంగా మారిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పోరాట కార్యక్రమాన్ని తీసుకుందని అధిక ధరలు తగ్గించే వరకు ప్రజలపై మోపిన పన్నులను ఆపివేసే వరకు దీర్ఘకాలిక పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పట్టణంలో మండలంలో జరిగిన కార్యక్రమాల్లో సిపిఐ నియోజకవర్గ నాయకులు బూదాల శ్రీనివాసరావు, వులవల పూడి రాము, సిపిఐ నాయకులు కొండ్రముట్ల చిన్న సుభాని, బూదాల సాగర్, దూపాటి మార్కు, సోమవారపు దావీదు, ప్రసాదు, నాగరాజు,పొట్లూరి వెంకటేశ్వర్లు, షేక్. ఫిరోజ్, షేక్ మస్తాన్, అఖిల్, జల్లి వెంకటేశ్వర్లు, సాంబయ్య, రమణయ్య, శ్రీనివాస్, ఎ. పవన్ కుమార్,యం. అంకులు, బత్తుల పద్మ,ఎ. లక్ష్మి, కాశీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీరుస్తున్న మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు



వినుకొండ ఏప్రిల్ 13 (ప్రజాపాలన ప్రతినిధి):నియోజకవర్గం మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో పెరిగిన ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చడం కొరకు మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రిటైర్డ్ ఆర్మీ సబ్ మేజర్ కొత్తపల్లె ఈశ్వరయ్య అధ్యక్షతన మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలు, ప్రయాణికులు, బాటసారులు అందరూ ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకుని చల్లని నీరు తో తమ దాహార్తిని తీర్చుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మాజీ సైనికుల సంఘ సభ్యులు, మాజీ సైనిక సంక్షేమ సంఘం సలహాదారులు లాయర్ షేక్ సిద్దయ్య , హవల్దార్ జి. పి .రెడ్డి, గౌరవ అధ్యక్షులు సబ్ మేజర్ రవిశంకర్ , హవల్దార్ బాలరాజు,యన్. కె. రాధాకృష్ణ , నారాయణ , కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు , మురళి , తదితర సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు





గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్13: శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గుడివాడ రూరల్ సిఐ జయ కుమార్ అన్నారు. గుడివాడ నెహ్రూచౌక్ సెంటర్లో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు నాలి బాలాజీ యాదవ్ ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ కేంద్రాన్ని గుడివాడ రూరల్ సిఐ జయ కుమార్ ప్రారంభించారు. వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో విరివిగా మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని సిఐ జయ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరి కుమార్ యాదవ్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు బొగ్గవరపు తిరుపతయ్య, వాసవి క్లబ్ నాయకులు గాదె మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు

చందోలు (పిట్టలవానిపాలెం - ప్రజాపాలన) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 131వ జయంతి వేడుకలను గురువారం చందోలు గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చందోలు సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ప్రజాపాలనతో వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 131వ జయంతిని పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు రంగులు వేసి శుభ్రపరిచి పూలతో అలంకరించి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గ్రామ సభలు నిర్వహించి గ్రామంలో ప్రజా ప్రతినిధులు గ్రామ సభలో పాల్గొనే విధంగా వారికి తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరు కావాలి: ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభాని



పిట్టలవానిపాలెం - ప్రజాపాలన : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 131 వ జయంతి వేడుకల కార్యక్రమంను గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభాని బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో మండలంలోని అందరూ ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచ్లు, అధికారులు తప్పక హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

## నన్నయ్య ఉపకులపతి పై విచారణకు ఆదేశించాలి





రాజమహేంద్రవరం సిటీ: ప్రజా పాలన ప్రతినిధి: నన్నయ్య యూనివర్సిటీ ఉప కులపతి మొక్కా జగన్నాథరావు ను తొలగించండి. నన్నయ్య లో రాజకీయాల ప్రోద్బలంతో గంజాయి విచ్చలవిడిగా సరఫరా జరుగుతుంది. యూనివర్సిటీకి వి సి గా ఒక భాద్యత గల స్థానంలో వుంటు మద్యం పరవాలేదు గంజాయి తప్పు అన్నట్టు మాట్లాడిన విసి ని అనర్హుడిగా ప్రకటించాలి. విద్యార్థులకు గంజాయి సరఫరా చేస్తున్న వారిపై విసి కి ఉదాసీనత ఎందుకు ! చారిత్రిక రాజమహేంద్రవరం లో గల నన్నయ్య యూనివర్సిటీ లో మత్తు ప్రధార్థాలు విద్యా ప్రాగణంలోకి ఎలా వస్తున్నాయి ! విసి కి సన్నిహితంగా వుంటున్న వారే నార్కోటిక్స్ మాఫియా ద్వారా మత్తుకు విద్యార్థులను బానిసలుగా మారుస్తున్నారు. నన్నయ్య లో దొరికిన గంజాయి వ్యవహారం చిన్నదని దొరకనిది చాలా ఎక్కువ అని గుర్తించాలి. విద్యార్థులకు గంజాయి సరఫరా చేస్తున్న మాఫియా పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వారు ప్రత్యేక దృష్టి సారించాలి. దొరికిన గంజాయి ఘటన పై విసి పోలీసులకు పిర్యాదు చేసారా ! యూనివర్సిటీలో గంజాయి సరఫరా పై ప్రధాన రాజకీయ పక్షాలు మౌనం ఏల .నన్నయ్య లో దొరికిన గంజాయి వ్యవహారం పై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వారు కఠినంగ వ్యవహరించి విసి పై ఏపి గవర్నర్ కు, ముఖ్యమంత్రి వారికి ప్రత్యేక నివేదిక సమర్పించాలి. నన్నయ్య లో దొరికిన గంజాయి లింకులు

ఏ స్థాయిలో ఉన్నాయో బహిర్గతం కావలి

రోజు కు ఒక కిలో గంజాయి నన్నయ్య యూనివర్సిటీ ప్రాగణ పరిసర ప్రాంతాల్లో సరఫరా జరుగుతున్నట్టు సహచర విద్యార్థులు గుసగుసలు. తూర్పుగోదావరి జిల్లాలో గల విద్యాలయాలపై గంజాయి మాఫియా పడగ వుంది. ఈ గంజాయి ప్రొఫిషనల్ కాలేజీల్లో ఎక్కువగా సరఫరా జరుగుతున్నట్టు వినికిడి. పోలీసులకు పట్టుబడుతున్న గంజాయి తిరిగి మాఫియా చేతులకు చేరుతుంది అనే ఆరోపణలు వ్యక్తమైతున్నాయి. విసి ని తక్షణమే విధులనుంచి తొలగించి ప్రత్యేక విచారణ జరిపించాలి. తల్లిదండ్రుల ఆందోళనకు సంబంధిత యంత్రాంగం నమ్మకం కల్పించాలి.

## గుంటూరు పిఎఫ్ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 131 జయంతి ఉత్సవాలు



గుంటూరు ప్రజాపాలన ఏప్రిల్ 13: ప్రముఖ న్యాయవాది ఇది డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మరో 200 సంవత్సరాల వరకు ఈ భారత దేశానికి ఎలాంటి డోకా లేని రాజ్యాంగానికి రూపకల్పన చేశారు. ఉన్నత చదువులు చదివిన దేశంలో కుల వర్ణ వివక్ష రూపుమాపడానికి శ్రీకారం చుట్టారంటూ... పిఎఫ్ గుంటూరు ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 131 జయంతి వేడుకల్లో పలువురు వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా రాజేశ్వరి రాజేష్ రీజినల్ పిఎఫ్ కమిషనర్ మరియు సహాయ కమిషనర్ కే సురేందర్ మరియు జి ఆర్ జె ఆర్ మాధవ శంకర్ , శ్రీనివాస్ వర్మ శంకర రావు , విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మరియు టెలికాం గుంటూరు జిల్లా సలహా కమిటీ సభ్యులు నిమ్మరాజు చలపతిరావు తదితరులు ప్రసంగించారు.



# సినిమాలు ఫుల్.. హీరోయిన్ లు నిల్



గత రెండున్నరేళ్లుగా కరోనా ఒమిక్రాన్ ల కారణంగా ఇండస్ట్రీ చాలా వరకు స్థంభించిపోయింది. మళ్లీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. అయితే గత రెండున్నరేళ్లుగా ఖాలీగా వున్న మన స్టార్ లు ఇప్పుడు ఎడా పెడా సినిమాలు కమిట్ అవుతున్నారు. ఒక్కో హీరో మూడు నుంచి ఐదు చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తున్నాడు. దీంతో హీరోయిన్ లకు సంబంధించిన సమస్య ప్రతీ హీరోని వేదిస్తోంది. ఒకే సారి నాలుగైతదు చిత్రాలు చేస్తున్న హీరో రిపీట్ హీరోయిన్ ని తీసుకోకూడదని కొత్త ముఖాల కోసం చూస్తున్నాడు. దీంతో హీరోయిన్ కొరత పెరిగిపోయి సినిమాలు ఫుల్.. హీరోయిన్ లు నిల్ అనేంతగా తయారైంది. హీరోయిన్ పాట్లు మెగాస్టార్ చిరంజీవి నుంచి ప్రతీ హీరోని వేధిస్తున్నాయి. మెగాస్టార్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ఐదు సినిమాలు కమిట్ అయ్యారు. అందులో ఆచార్య విడుదలకు సిద్ధమైంది. మిగతా నాలుగు చిత్రాల్లో మూడు ఇప్పటికే చిత్రీకరణ దశలో వున్నాయి. మరో చిత్రం పట్టాలెక్కాల్సి వుంది. ఆచార్య లో కాజల్ అగర్వాల్ హీరోయిన్. ఇక గాడ్ ఫాదర్ కోసం మళ్లీ నయనతారని తీసుకోవాల్సి వచ్చింది. భోళా శంకర్ లో తమన్నాని హీరోయిన్ గా ఫైనల్ చేశారు. బాబీ డైరెక్ట్ చేస్తున్న వాల్తేరు వీరయ్య కోసం చివరికి శృతిహాసన్ ని ఫైనల్ చేసుకున్నారు. వెంకీ కుడుముల చిత్రానికి హీరోయిన్ ఫైనల్ కావాల్సి వుంది. ఇక నందమూరి బాలయ్య కూడా గోపీచంద్ మలినేనితో చేస్తున్న 107వ చిత్రానికి తనకు తగ్గ హీరోయిన్ లభించకపోవడంతో శృతిహాసన్ నే నమ్ముకోవాల్సి వచ్చింది. మెగాస్టార్ బాలయ్య పరిస్థితి ఇలా వుంటే స్టార్ హీరోలు రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ అల్లు అర్జున్ మాస్ మహారాజా రవితేజ నేచురల్ స్టార్ నాని కూడా హీరోయిన్ హీరోయిన్ లని పర భాష నుంచి ఇంపోర్ట్ చేసుకోవాల్సి వస్తోంది. ఎన్టీఆర్ – కొరటాల శివ సినిమా ప్రారంభం కావాల్సి వుంది. ఈ చిత్రంలో అలియా భట్ అని కొంత మంది అంటుంటే లేదు దీపిక పదుకోన్ అంటూ మరి కొంత మంది ప్రచారం చేస్తున్నారు. అంతే కాకుండా జాన్వీ కపూర్ నటించే అవకాశం వుందని గత కొంత కాలంగా టాలీవుడ్ సినిమాలో నటించడానికి జాన్వీ ఆసక్తిగా వుందని మరి కొంత మంది చెబుతున్నారు. ఇక రామ్ చరణ్ – శంకర్ కలయికలో చేస్తున్న సినిమా కోసం చాలా మంది హీరోయిన్ లని అనుకుని చివరికి కియారా అద్వానీని ఫైనల్ చేసుకోవాల్సి వచ్చింది. ఇంతకు ముందు కియారా వినయ విధేయ రామ లో చరణ్ తో కలిసి నటించింది. ఇది వీరి కలయికలో రానున్న రెండవ సినిమా. ఇదిలా వుంటే గౌతమ్ తిన్ననూరి తో చేయనున్న సినిమా లో హీరోయిన్ గా చరణ్ ఎవరిని ఎంచుకుంటారన్నది ఇప్పుడు అభిమానుల్లో ఆసక్తికర చర్చగా మారింది. పూజా హెగ్డేతో ఆల్ రెడీ ఆచార్యలో నటించాడు కాబట్టి ఈ సారి రష్మిక మందన్నకు చరణ్ ఛాన్స్ ఇస్తాడని అంటున్నారు. ఇక మహేష్ కూడా హీరోయిన్ ల కొరతతో ఇబ్బందిపడుతున్నాడు. ప్రస్తుతం సర్కారు వారి పాట చిత్రంలో కీర్తి సురేష్ తో కలిసి నటిస్తున్న మహేష్ త్వరలో సెట్స్ పైకి రానున్న త్రివిక్రమ్ చిత్రానికి పూజా హెగ్డేనే ఫైనల్ చేసుకున్నారట. ఇంతకు ముందు మహర్షి చిత్రంతో పూజతో కలిసి మహేష్ నటించారు. వేరే ఆప్షన్ లేకపోవడంతో బుట్టబొమ్మనే ఫైనల్ చేసుకోవాల్సి వచ్చిందట. ఇక ఈ మూవీ తరువాత జక్కన్న తో మహేష్ ఓ భారీ అడ్వెంచరస్ మూవీని చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో అలియాభట్ నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. మాస్ మహారాజా రవితేజ తెలుగులో రెగ్యులర్ హీరోయిన్ లు లభించకపోవడంతో జై భీమ్ ఫేమ్ రజీషా విజయన్ మజిలీ ఫేమ్ దివ్యాంశ కౌశిక్ లతో సరిపెట్టుకుంటున్నారు. ఖిలాడీకి కొత్తవాళ్లని తీసుకున్న రవితేజ ధమాకా లో శ్రీలీల టైగర్ నాగేశ్వరరావు కోసం బాలీవుడ్ హీరోయిన్ లని ఎంచుకోవాల్సి వచ్చింది. నేచురల్ స్టార్ నాని కూడా అంటే సుందరానికి కోసం మలయాళ బ్యూటీ నజ్రియా నజీమ్ ఫైనల్ చేసుకున్నాడు. ఇలా మన హీరోలు చాలా వరకు బాలీవుడ్.. మలయాళ ఇండస్ట్రీ లని నమ్ముకోవాల్సి వస్తోంది. అదీ కుదరని పక్షంలో హీరోయిన్ లని రిపీట్ చేసుకోవాల్సి వస్తోంది.

## ఓటీటీలో మరో ఆసక్తికరమైన వెబ్ సిరీస్ 'గాలివాన'



ప్రస్తుతం డిజిటల్ ఫ్లాట్ ఫార్మ్ హవా నడుస్తున్న నేపథ్యంలో ప్రేక్షకులను అంతులేని వినోదాన్ని అందించేందుకు ఓటీటీలన్నీ పోటాపోటీగా ఎప్పటికప్పుడు సరికొత్త కంటెంట్ ను స్ట్రీమింగ్ పెడుతున్నాయి. ఇటీవల కాలంలో తెలుగు మీద ప్రత్యేక దృష్టి పెట్టిన జీ5 ఓటీటీ.. సూపర్ హిట్ సినిమాలు – ఒరిజినల్ వెబ్ సిరీస్ లతో దూసుకుపోతోంది. ఈ మధ్య కాలంలో జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' 'లూజర్ 2' వంటి పలు తెలుగు వెబ్ సిరీస్ లకు ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈ క్రమంలో లేటెస్టుగా "గాలివాన" అనే మరో ఇంట్రెస్టింగ్ ఒరిజినల్ సిరీస్ ని అందుబాటులోకి తీసుకొస్తోంది. అలనాటి నటి రాధికా శరత్ కుమార్ – డైలాగ్ కింగ్ సాయికుమార్ ప్రధానపాత్రధారులుగా రూపొందించబడిన 'గాలివాన' వెబ్ సిరీస్ ఈరోజు అర్ధరాత్రి (ఏప్రిల్ 14) నుంచి జీ5 లో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ – ట్రైలర్ ఈ సిరీస్ పై ఆడియన్స్ లో ఆసక్తి కలిగించాయి. జంట హత్యల మిస్టరీ నేపథ్యంలో ఆద్యంతం ఉత్కంఠ భరితంగా 'గాలివాన' సిరీస్ ను రూపొందించినట్లు ప్రమోషనల్ కంటెంట్ చూస్తే అర్థం అవుతుంది. ఇందులో రెండు ఫ్యామిలీల మధ్య ఎమోషన్స్ తో పాటు సస్పెన్స్ – క్రైమ్ థ్రిల్లింగ్ అంశాలు మిలితమై ఉన్నాయి. గతంలో అనేక క్రైమ్ థ్రిల్లర్స్ వచ్చినప్పటికీ.. 'గాలివాన' లో మాత్రం సెంటిమెంట్ తో కూడిన క్రైమ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఎమోషనల్ గా కనెక్ట్ అయ్యేలా చేస్తాయని భావించవచ్చు. గౌరా హరి సమకూర్చిన బ్యాగ్రౌండ్ స్కోర్ – సినిమాటోగ్రాఫర్ సుజాత సిద్దార్థ్ అందించిన విజువల్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. "గాలివాన" వెబ్ సిరీస్ కు 'తిమ్మరుసు' ఫేమ్ శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్ సమర్పణలో బీబీసీ స్టూడియోస్ మరియు నార్త్ స్టార్ బ్యానర్స్ పై సమీర్ గోగాటే – శరత్ మరార్ సంయుక్తంగా ఈ ఒరిజినల్ సిరీస్ ను నిర్మించారు. ఈ సిరీస్ తో బిబిసి రీజనల్ ఎంటర్టైన్మెంట్ లోకి అడుగు పెడుతోంది. ఇందులో చాందినీ చౌదరి – చైతన్య కృష్ణ – అశ్రిత వేముగంటి – నందిని రాయ్ – తాగుబోతు రమేశ్ – శరణ్య ప్రదీప్ – అర్మాన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎన్నో విజయవంతమైన సినిమాల్లో సీరియల్స్ లో నటించిన రాధికా శరత్ కుమార్ కు ఇది ఓటీటీ డెబ్యూ. మరి 'గాలివాన' వెబ్ సిరీస్ ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో చూడాలి.

## 'బీస్ట్' స్క్రీన్ ని తగలబెట్టిన ఫ్యాన్స్



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కథానాయకుడిగా నెల్సన్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్ టైనర్ బీస్ట్ ఈరోజు భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. వరుస సక్సెస్ లు మీదున్న దర్శకుడు నెల్సన్ బీస్ట్ తోనూ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంటాడని విజయ్ ఫ్యాన్స్ సహా అంతా ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్నారు. విజయ్ జాబితాలోనూ మరో రాసి పెట్టుకునే సక్సెస్ అవుతుందని అభిమానులు నిన్నటి రాత్రి నుంచే ఒకటే ఎదురుచూపులుతో ఉన్నారు. కానీ సీన్ మొత్తం రివర్స్ అయింది. తొలి షో అనంతరం బీస్ట్ రొటీన్ సినిమా..బాదుడు తప్ప ఇంకేం లేదని తేలిపోయింది. తెలుగు సహా తమిళ్ వెబ్ సైట్ లో బీస్ట్ రివ్యూలు అన్ని నెగిటివ్ గానే వచ్చాయి. విజయ్ ఫ్యాన్స్ తొలుత కాస్త సహనం పాటించారు. అభిమానం పేరుతో పర్వాలేదు..సినిమా నెమ్మదిగా ఆడేస్తుందనుకున్నారు. కానీ వాళ్ల సహనాన్ని సైతం బీస్ట్ పరీక్షించిందని తాజా సన్నివేశాన్ని బట్టి తెలుస్తోంది. నెగిటివ్ రివ్యూలు..ఫ్యాన్స్ అసంతృప్తి హేళన నడుమ అభిమానులు భగ్గుమన్నారు. సినిమా రన్నింగ్ లో ఉండగానే అభిమానులు ఏకంగా స్క్రీన్ కి నిప్పు అంటించారు. తమిళనాడు మధురైలో ఓ థియేటర్ లో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో ఒక్కసారిగా థియేటర్ లో ఆందోళన ఏర్పడింది. విషయాన్ని గ్రహించిన ప్రేక్షకులు ..అభిమానులు వెంటనే థియేటర్ నుంచి బయటకు పరుగులు తీసారు. ఆ ఘటనకి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. దీంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లు కనిపిస్తుంది. మంట చిన్నది కావడంతో పెను ప్రమాదం తప్పింది. అదే ఎగ్జిట్ గేట్ వైపు వ్యాపించి ఉంట పరిస్థితి మరోలా ఉండేది. ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా నెటి జనులు మండిపడుతున్నారు. సినిమా నచ్చకపోతే థియేటర్ కి నష్టం కలిగిస్తారా? అంటూ విజయ్ అభిమానులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై విజయ్..బీస్ట్ నిర్మాతలు తప్పక స్పందించాల్సి ఉంది. ఇక తెలుగులోనూ బీస్ట్ కి నెగిటివ్ రివ్యూలు వస్తోన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ లో లాంచ్ అవుతోన్న విజయ్ కి ఇది ఓ చేదు అనుభవం అనే చెప్పాలి. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో విజయ్ టాలీవుడ్ లో అతి త్వరలోనే లాంచ్ అవుతున్నారు.

## జెంటిల్మాన్ 2" లో మరో యంగ్ హీరోయిన్ ఫిక్స్.!




ఇండియాస్ జేమ్స్ కేమరూన్ శంకర్ తెరకెక్కించిన భారీ హిట్ సినిమాల్లో యాక్షన్ కింగ్ అర్జున్ తో తీసిన బ్లాక్ బస్టర్ సోషల్ డ్రామా "జెంటిల్మాన్" సినిమాకి గాను ఆ సినిమా నిర్మాత కుంజుమోన్ సీక్వెల్ ని పాన్ ఇండియా లెవెల్లో భారీ బడ్జెట్ తో తెరకెక్కించాలని ప్లాన్ చేశారు. మరి గత కొన్నాళ్ల నుంచి ఒక్కో అప్డేట్ ని మేకర్స్ రివీల్ చేస్తూ వస్తుండగా నిన్ననే ఈ సినిమాలో మరో హీరోయిన్ ఎవరో అనేది రివీల్ చేస్తున్నట్టుగా అప్డేట్ ఇచ్చారు. మరి ఇప్పుడు ఆ హీరోయిన్ ని కూడా అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో మరో హీరోయిన్ గా యంగ్ నటి ప్రియా లాల్ ని తీసుకొచ్చినట్టు తెలిపారు. మరి ప్రస్తుతానికి అయితే ఈ భారీ సినిమాకి అంతా కొత్త క్యాస్టింగ్ నే తీసుకొస్తున్న చిత్ర యూనిట్ మున్ముందు హైప్ కి ఎలాంటి క్యాస్ట్ ని తీసుకొస్తారో చూడాలి. మరి ఈ సినిమాకి అయితే ఎం ఎం కీరవాణి సంగీతం అందివ్వనున్న సంగతి తెలిసిందే.

## "కేజీయఫ్ 2" నుంచి వేరే లెవెల్లో ఉన్న అప్డేటెడ్ మాస్ సాంగ్.!




కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా సెన్సేషనల్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ సినిమా "కేజీయఫ్ చాప్టర్ 2" కోసం పాన్ ఇండియా ఆడియెన్స్ ఏ రేంజ్ లో ఎదురు చూస్తున్నారో అందరికీ తెలిసిందే. అయితే ఈ సినిమాపై ఇంత క్రేజ్ నెలకొనడానికి ఉన్న ఎన్నో కారణాల్లో సంగీత దర్శకుడు రవి బాస్రూర్ మొదటి పార్ట్ కి ఇచ్చిన పాటలు గాని ఆ ఎలివేషన్ సీన్స్ కి సంగీతం అనే చెప్పాలి. అలాగే ఆ సినిమాలో "ధీర ధీర" సాంగ్ కి వచ్చిన రెస్పాన్స్ కూడా తెలిసిందే. మరి ఒక సినిమాకి సీక్వెల్ అంటే అందులో మొదటి సినిమాకి కొనసాగింపుగా కొంచెం అప్డేటెడ్ కూడా గ్యారెంటీ అలా ఇపుడు రిలీజ్ చేసిన "సుల్తానా" సాంగ్ కూడా అలాగే ఉందని చెప్పాలి. అలాగే సినిమాలో కూడా ఈ సాంగ్ వేరే లెవెల్లో ఉండేలా అనిపిస్తుంది. పక్కాగా మాస్ అండ్ బేస్ బీట్ లో ఉందని చెప్పాలి మొత్తానికి అయితే సినిమా రిలీజ్ కి ముందు రిలీజ్ చేసిన ఈ సాంగ్ సినిమాపై మరింత హైప్ పెంచేదిలా ఉందని చెప్పాలి.



పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినూత్న ప్రోగ్రాం

మీలో ఎవరు లెజెండ్ బహుజన్ — ప్రశ్న మాది – లక్ష్మ మీది

1. బహుజన సంఘసంస్కర్తలు, సామాజిక తత్వవేత్తలు సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసిన మహానుభావుల చరిత్రలను పాఠ్యపుస్తకాలనుంచి తీసివేసి వారి చరిత్రను మరుగున పెడుతున్న సందర్భంలో వారి చరిత్ర ప్రపంచానికి తెలియపర్చడం.
2. నవతరానికి వారి చరిత్ర స్ఫూర్తిదాయకం కావాలని మరియు రాజకీయంగా మరియు భావితరాలకు స్ఫూర్తిదాతలుగా ఎదగడానికి
3. నిజాలు తెలియపరచి అబద్దాలకు అడ్డుకట్ట వేయడానికి

**FROM 11-04-2022 to 14-04-2022 Programme Schedule**

11-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 12.00 PM About Inaugural Session
12.00 to 2.00 PM TV Show Entertainments
(4 Legendary Members )
2.00 to 3.00 PM Lunch
3.00 to 5.00 PM Show Interview
(4 Legendary Members )

12-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 12.30 PM
Discussion on Bahujana Wadam (1&2)
1. ఈ దేశ అభివృద్ధికి బహుజనవాదం అవసరమా? లేదా?
2. 75 సంవత్సరాలు స్వతంత్ర భారత దేశంలో బహుజనులు అభివృద్ధి చెందలేదు అంటే కారణం నాయకులా? బహుజనులా?
12.30 to 2.00PM TV Show Interview
(2 Legendary Members )
2.00 to 3.00 PM Lunch
3.00 to 5.00 PM TV Show Interviews
(4 Legendary Members )

13-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 1.30 PM
(4 Legendary Members )
TV Show Interviews
1.30 to 2.30 PM Lunch
2.30 to 5.00 PM TV Show Interviews
(5 Legendary Members )

14-4-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 1.30 PM Discussion on(2)
1. ఎంతో మంది మేధావులు ఉన్న భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్‌నే రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్‌గా ఎందుకు ఎన్నుకున్నారు?
1.30 to 2.30 PM Lunch
2.30 to 4.30 PM Discussion on(2)
2. రాజ్యాంగ రచన కమిటీలో 7 సభ్యుల ఉన్నప్పటికీ అంబేడ్కర్ ఒక్కరికే ఎందుకు గుర్తింపు వచ్చింది.
4.30 to 5.30 Pm Discussion on (3)
వైస్రాయి కమిటీ సభ్యుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చేసిన సంస్కరణలు ఏమిటీ?

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com